
cell :98663345657
PLAN TODAY BUILD TOMORROW
PMR BUILDING PLANNER
House Planning | Building Permission | HMDA & DTCP Layout Permission
Estimation | Home Loans | Valuations | Construction Drawings
HOUSE PLANNING
BUILDING PERMISSION
HMDA & DTCP LAYOUT PERMISSION
ESTIMATION
HOME LOANS
CONSTRUCTION DRAWINGS
Smart Plans... Stronger Structures... Better Tomorrow...


# నేటి దిక్సూచి

www.netidiksuchi.com

తెలుగు దినపత్రిక

TGTEL/25/A3190





ప్రచురణ. రంగారెడ్డి, సంపుటి:01 సంచిక :141 ఎడిటర్ పి. అలివేలు పేజిలు : 04, వెల. 2రూ/ గురువారం- 17 - సెప్టెంబర్ - 2026

### ఇరాన్‌పై యుద్ధం.. అమెరికా ఖజానాకు భారీ షాక్!

## నెలకు వి3 బిలియన్ల అదనపు భారం

★ఇరాన్‌పై అమెరికా కొనసాగిస్తున్న యుద్ధం ఆ దేశ ఆర్థిక వ్యవస్థపై భారీ భారాన్ని మోపుతోంది.

★ఆరు నెలల్లోనే ఈ యుద్ధానికి అమెరికా సుమారు 38 బిలియన్ డాలర్లు ఖర్చు



ఆరు నెలల్లోనే ఈ యుద్ధానికి అమెరికా సుమారు 38 బిలియన్ డాలర్లు ఖర్చు చేసినట్లు కాంగ్రెస్‌కు చెందిన నిష్పక్షపాత సంస్థ కాంగ్రెషనల్ బడ్జెట్ ఆఫీస్ (జదీూ) తాజా నివేదికలో వెల్లడించింది. యుద్ధం కొనసాగితే ఖర్చు నెలకు మరో 3 బిలియన్ డాలర్ల చొప్పున పెరిగే అవకాశం ఉందని జదీూ అంచనా వేసింది. ఈ లెక్కలు 2026 ఆగస్టు 1 వరకు జరిగిన వ్యయాలను ఆధారంగా చేసుకున్నట్లు పేర్కొన్నారు.

### ద్రవ్యోల్బణంపైనా ప్రభావం

యుద్ధం కారణంగా అమెరికాలో ధరలపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని జదీూ తెలిపింది. 2027 తొలి మూడు నెలల్లో ద్రవ్యోల్బణం సుమారు 0.5 శాతం మేర పెరిగే అవకాశం ఉందని అంచనా వేసింది. ముఖ్యంగా హోర్ముజ్ జలసంధి చుట్టూ ఏర్పడిన ఉద్రిక్తతలతో ఇంధన సరఫరాలకు అంతరాయం ఏర్పడటం ధరలపై ఒత్తిడిని పెంచుతోంది. మిగతా..2లో

### పపువా న్యూగినియాలో అద్భుతం... 40 ఏళ్ల తర్వాత మళ్లీ కనిపించిన అరుదైన చేప



- పపువా న్యూగినియాలో వెలుగులోకి వచ్చిన స్పినాక్ పైప్‌ఫిష్
- స్థానిక మహిళ వలకు చిక్కడంతో వెలుగు చూసిన అరుదైన చేప ఉనికి
- ఈ జాతిని 'అంతరించిపోయి చేపల' జాబితాలో చేర్చిన శాస్త్రవేత్తలు
- స్థానికులకు ఎప్పటినుంచో తెలిసినా శాస్త్రీయంగా నిర్ధారణ కాని వైనం

### UPI ఛార్జీలపై కాంగ్రెస్ విమర్శలు

## NOTAకు మోదీ కొత్త నిర్వచనం ఇచ్చారంటూ ఎద్దేవా!

❖యూపీఐపై ఎండీఆర్ నిర్ణయాన్ని తప్పుబట్టిన కాంగ్రెస్

❖అమెరికా ఒత్తిడికి కేంద్రం తలొగ్గిందని జైరాం రమేశ్ ఆరోపణ

❖నోటాకు కొత్త అర్థం చెప్పారంటూ ప్రధాని మోదీపై విమర్శ

ఢిల్లి : యూపీఐ లావాదేవీలపై కొత్తగా తీసుకొచ్చిన మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్ ) రాజకీయ దుమారం రేపుతోంది. రూ.2 వేలకుపైగా జరిగే కొన్ని వ్యక్తి నుంచి వ్యాపారికి (ప్2పీ) చేసే యూపీఐ చెల్లింపులపై 0.4 శాతం ఎండీఆర్ విధించడంపై కాంగ్రెస్ తీవ్రంగా స్పందించింది.



మోదీ సర్కార్ అమెరికా ఒత్తిడికి కేంద్రం తలొగ్గిందంటూ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, కమ్యూనికేషన్స్ ఇన్‌ఛార్జి జైరాం రమేశ్ విమర్శలు గుప్పించారు. అంతేకాకుండా ప్రధాని నోటాకు కొత్త నిర్వచనం ఇచ్చారని అదే 'నరేంద్ర ఆన్‌గోయింగ్ ట్రంప్ అప్పీజ్మెంట్' అర్థం చెబుతున్నారని వ్యాఖ్యనించారు. యూపీఐపై ఇప్పటివరకు కొనసాగిన జీరో ఎండీఆర్ విధానాన్ని తొలగించి ఛార్జీలు విధించడం ద్వారా అమెరికా డిజిటల్ చెల్లింపుల సంస్థలకు ప్రయోజనం కల్పిస్తున్నారా అని ప్రశ్నించారు. ఈ మేరకు ఎక్స్ లో పోస్ట్ చేశారు. అమెరికా వాణిజ్య ప్రతినిధి కార్యాలయం గతంలో యూపీఐ ఉచితంగా ఉండటం వల్ల వీసా, మాస్టర్ కార్డ్ వంటి కార్డు నెట్‌వర్క్‌లకు మిగతా..2లో

### మరి హరీశ్‌రావు ఎలా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు?'.. పొంగులేటి ఘాటు వ్యాఖ్యలు


2

★అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్‌పై ప్రశ్నలు

★పల్లా రాజేశ్వర్‌రెడ్డిపై నకిలీ ఎన్‌ఓసీ ఆరోపణ

★గంగుల కమలాకర్ భూములపైనా మంత్రి వ్యాఖ్యలు

★22ఏలో నాలుగు లక్షల ఎకరాలే పట్టా భూములని వెల్లడి

★47,440 ఎకరాలు తగ్గించినట్లు ప్రభుత్వం వెల్లడి

## కేసీఆర్ ఫామ్‌హౌస్‌పై విచారణకు

# ఆదేశించిన సీఎం రేవంత్ రెడ్డి

▶▶కేసీఆర్ ఫామ్‌హౌస్‌పై విచారణకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

▶▶అసెంబ్లీలో 22ఏ అంశంపై చర్చ సందర్భంగా కేసీఆర్ కుటుంబ భూములు వివరాలు వెల్లడించారు.

▶▶గత ప్రభుత్వంలో అక్రమంగా ఆస్తులు సంపాదించారని ఆరోపించారు.

▶▶అసెంబ్లీలో మాట్లాడుతున్న సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్: మాజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్‌పై విచారణకు ఆదేశించిన సీఎం రేవంత్ రెడ్డి 30 రోజుల్లో విచారణ జరపాలని స్పష్టం చేశారు. కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో 295 ఎకరాల భూమి ఉందని తెలిపారు. అసెంబ్లీలో 22ఏ అంశంపై చర్చ సందర్భంగా కేసీఆర్ కుటుంబ భూములు వివరాలు వెల్లడించారు. గత ప్రభుత్వంలో అక్రమంగా ఆస్తులు సంపాదించారని ఆరోపించారు. 700 ఎకరాల ఫామ్‌హౌస్ కేసీఆర్‌కు ఉందా లేదా తేల్చాలని స్పష్టం చేశారు. 388 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని కేసీఆర్ ఎందుకు చెప్పలేదని నిలదీశారు. ఫామ్‌హౌస్‌లోని ప్రభుత్వ భూమిని పేదలకు పంచిపెడతానని, శుద్ధి చేసిన చోటే దళితులకు భూములిచ్చి యజమానులను చేస్తానని ఘంటాపథంగా చెప్పారు. ' మిగతా..2లో

### తెలంగాణలో సెమీ కండక్టర్ల పరిశ్రమల ఏర్పాటుకు సిద్ధం

సీఎం రేవంత్ రెడ్డితో తెలిపిన సింగపూర్ బృందం



- సెమీకండక్టర్ పరిశ్రమ ఏర్పాటుకు సింగపూర్ ప్రతినిధులు అంగీకారం తెలిపారు.
- మూసీ పునరుజ్జీవనం, ఫ్యూచర్ సిటీ ప్రణాళికలను అసెంబ్లీ ఛాంబర్ భేటీలో సీఎం రేవంత్ రెడ్డి వారికి వివరించారు.
- గ్లోబల్ సమ్మిట్‌కు రావాలంటూ సింగపూర్ బృందాన్ని ఆహ్వానించారు.

హైదరాబాద్ : తెలంగాణలో సెమీ కండక్టర్ల పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు సింగపూర్ బృందం తెలిపింది. ఈ మేరకు అసెంబ్లీ ఛాంబర్లో సింగపూర్ ఇంధన వాణిజ్య విభాగం శాశ్వత కార్యదర్శి అగస్టిన్ లీ నేతృత్వంలోని ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి మిగతా..2లో

### తిరుమల బ్రహ్మోత్సవాలు - వైభవంగా శ్రీవారి చిన్నశేష వాహన సేవ



శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో

రెండో రోజు చిన్నశేష వాహనం వైభవంగా సాగింది.

మలయప్ప స్వామివారు చిన్నశేష వాహనంపై

పాండురంగస్వామి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

తిరుపతి : తిరుమలలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజు చిన్నశేష వాహనం వైభవంగా సాగింది. మలయప్పస్వామి ఐదు తలల చిన్నశేష వాహనంపై పాండురంగస్వామి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తుల గోవిందనామ స్మరణ మధ్య తిరువాడ వీధుల్లో విహరించారు. దేశం నలుమూలల నుంచి తరలివచ్చిన కళాబృందాల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని వాహనసేవలో మిగతా..2లో

### తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని ఆ ఇద్దరూ మళ్లీ అధికారంలోకి తెస్తారు



రేవంత్ రెడ్డి, మహేశ్ గౌడ్ మధ్య పూర్తి సమన్వయం ఉందన్న శ్రీధర్ బాబు

రాబోయే ఎన్నికల్లో వీరిద్దరి నాయకత్వంలో కాంగ్రెస్ మళ్లీ గెలుస్తుందని వ్యాఖ్య

అసెంబ్లీని సుదీర్ఘంగా నిర్వహించడం బీఆర్ఎస్ నేతలకు నచ్చదని విమర్శ

హైదరాబద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌ల మధ్య అత్యుత్తమ పరిపాలనా, రాజకీయ సమన్వయం ఉందనడంలో ఎలాంటి సందేహం లేదని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ విజన్, పార్టీ నిర్మాణం ఒకే దిశలో పయనిస్తున్నాయని, రాబోయే ఎన్నికల్లో వీరిద్దరి నాయకత్వంలోనే కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో తిరిగి ఘన విజయం సాధించి అధికారంలోకి వస్తుందని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీలో చర్చించాలనే తాము భావించామని... అయితే సభకు ముఖం చాటేసే వ్యూహంతోనే కావాలని గందరగోళం సృష్టించి వారు మిగతా..2లో

### ఏపీ తీరం దిశగా అల్పపీడనం.. ఉత్తరాంధ్రకు వర్ష సూచన


2

★ఉత్తర అండమాన్ సముద్రంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం

★శనివారం సాయంత్రానికి అల్పపీడనం ఏర్పాటుకు సూచనలు

★ఉత్తరాంధ్ర - దక్షిణ ఒడిశా తీరాల వైపు కదిలే అవకాశం

★ప్రభావంతో వచ్చే వారం రాష్ట్రంలో వర్షాలు కురిసే ఛాన్స్

★రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ అధికారిక వెల్లడి

## మోదీ 25 ఏళ్ల ప్రజా ప్రస్థానం..

# వారణాసి వెళుతున్న సీఎం చంద్రబాబు

▶▶ప్రధాని మోదీ 25 ఏళ్ల ప్రజా ప్రస్థానంపై వారణాసిలో ప్రత్యేక కార్యక్రమం

▶▶'సేవా సంకల్ప్ అభియాన్'కు హాజరుకానున్న సీఎం చంద్రబాబు

▶▶వారణాసి-వాద్‌నగర్ సేవా యాత్రలో పాల్గొననున్న ముఖ్యమంత్రి

▶▶రేపు ఉదయం వారణాసికి బయలుదేరనున్న చంద్రబాబు

▶▶పర్యటనలో భాగంగా కాశీ విశ్వనాథుని దర్శించుకోనున్న సీఎం

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం (సెప్టెంబరు 17) వారణాసిలో పర్యటించనున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజా సేవా ప్రస్థానాన్ని పురస్కరించుకుని కాశీలో నిర్వహిస్తున్న 'సేవా సంకల్ప్ అభియాన్' కార్యక్రమంలో ఆయన పాల్గొంటారు. ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా మోదీ అందించిన సేవలకు గుర్తుగా దేశవ్యాప్తంగా నెల రోజుల పాటు కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ప్రధాని రాజకీయ జీవితంతో ముడిపడిన వారణాసి, ఆయన స్వస్థలం వాద్‌నగర్‌ను కలుపుతూ 'వారణాసివాద్‌నగర్ సేవా యాత్ర'ను చేపట్టారు. యువత, ప్రజాప్రతినిధులు, సేవా సంస్థల భాగస్వామ్యంతో జరిగే ఈ కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొని సేవా యాత్రను ఫ్లాగ్ ఆఫ్ చేస్తారు. దేశాభివృద్ధిలో ప్రజా భాగస్వామ్యం, సేవా భావం, సామాజిక బాధ్యత వంటి అంశాల ప్రాముఖ్యతను ప్రజల్లోకి తీసుకెళ్లడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం.

### సీఎం పర్యటన వివరాలు



ఈ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం ఉదయం 7:30 గంటలకు విజయవాడ నుంచి మిగతా..2లో

### ప్రైవేటుకు దీటుగా సర్కారీ బడులు.. నెల్లూరులో ఆధునిక పాఠశాలలను ప్రారంభించిన మంత్రి లోకేశ్



- నెల్లూరులో ఆధునికీకరించిన ఆర్‌ఎస్‌ఆర్, డీఎస్‌ఆర్ ప్రభుత్వ స్కూళ్లను ప్రారంభించిన మంత్రి
- వీపీఆర్ ఫౌండేషన్ రూ.8.3 కోట్ల సీఎస్‌ఆర్ నిధులతో ఆర్‌ఎస్‌ఆర్ స్కూల్‌కు కార్పొరేట్ హంగులు
- డిజిటల్ తరగతులు, రోబోటిక్స్ ల్యాబ్, సింథటిక్ క్రీడా ప్రాంగణం వంటి ప్రత్యేకతలు
- పాఠశాల పనితీరుపై సమీక్ష.. ఉత్తీర్ణత శాతం పెంచాలని అధికారులకు లోకేశ్ ఆదేశం మిగతా..2లో

మొదటి పేజీ తరువాయి

## మోదీ 25 ఏళ్ల ప్రజా ప్రస్థానం.. వారణాసి వెళుతున్న సీఎం చంద్రబాబు

ప్రత్యేక విమానంలో బయలుదేరి 9:35 గంటలకు వారణాసి చేరుకుంటారు. ఉదయం 11:15 గంటలకు శ్రీ కాశీ విశ్వనాథుని దర్శించుకుంటారు. అనంతరం రుద్రాక్ష్ అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగే సేవా యాత్ర ఫ్లాగ్ ఆఫ్ కార్యక్రమంలో పాల్గొంటారు. కార్యక్రమం ముగిసిన తర్వాత మధ్యాహ్నం 3:10 గంటలకు వారణాసి నుంచి తిరుగుపయనమై సాయంత్రం 5:15 గంటలకు అమరావతికి చేరుకుంటారు.

## ఏపీ తీరం దిశగా అల్పపీడనం.. ఉత్తరాంధ్రకు వర్ష సూచన

అమరావతి: బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడేందుకు అనువైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఉత్తర అండమాన్ సముద్ర ప్రాంతంలో ఉపరితల ఆవర్తనం ప్రభావంతో శనివారం (సెప్టెంబర్ 19) సాయంత్రం నాటికి అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ అల్పపీడనం రాబోయే 3-4 రోజుల్లో పశ్చిమ వాయవ్య దిశగా కదులుతూ క్రమంగా బలపడనుందని అధికారులు తెలిపారు. అనంతరం ఇది దక్షిణ ఒడిశా - ఉత్తరాంధ్ర తీరాల వైపు పయనించే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. దీని కదలికలను నిరంతరం గమనిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ అల్పపీడనం ప్రభావంతో వచ్చే వారంలో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో, ముఖ్యంగా ఉత్తరాంధ్ర జిల్లాల్లో మోస్తరు నుంచి విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ స్పష్టం చేసింది. వాతావరణ మార్పులను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేస్తామని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లే ముందు వాతావరణ హెచ్చరికలను తప్పనిసరిగా గమనించాలని అధికారులు కోరారు.

## కేసీఆర్ ఫామ్‌హౌస్‌పై విచారణకు ఆదేశించిన సీఎం రేవంత్ రెడ్డి

'సిద్దిపేటలో కేసీఆర్ కుటుంబానికి 67.5 ఎకరాలు ఉంది. కేటీఆర్ కుటుంబానికి 123 ఎకరాలు ఉంది. హరీశ్‌రావు కుటుంబానికి 30 ఎకరాలు ఉంది. కల్వకుంట్ల కవిత కుటుంబానికి 37 ఎకరాలు ఉంది. జోగినపల్లి సంతోష్‌రావు కుటుంబానికి 79 ఎకరాలు ఉంది. నవీన్‌రావుకు 52 ఎకరాలు, కొండల్‌రావుకు 48 ఎకరాలు ఉంది. కల్వకుంట్ల కుటుంబానికి 9 జిల్లాలోని 24 మండలాల్లో 31 గ్రామాల్లో 439 ఎకరాలున్నాయి"
- రేవంత్ రెడ్డి, సీఎం

### త్వరలోనే ధరణి పార్ట్-2 అక్రమాలు బయటపెడతాం

మొత్తం రూ.లక్ష కోట్ల భూకుంభకోణం జరిగిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. భూకుంభకోణంపై స్పెషల్ ఎంక్వయిరీ టీమ్ (ఎస్ఈటీ), మొత్తం భూకుంభకోణంపై నెలరోజుల్లో నిగ్గు తేలుస్తామని స్పష్టం చేశారు. ఇప్పటివరకు చెప్పింది ధరణి పార్ట్- 1 మాత్రమేనని, త్వరలోనే ధరణి పార్ట్-2 అక్రమాలు బయటపెడతామని వెల్లడిచారు. బీఆర్ఎస్ సభ్యులు సభలో ఉన్నప్పుడే అన్నీ బయటపెడతామని తెలిపారు. ఈసారి సమావేశాలకు బీఆర్ఎస్ సభ్యులు వచ్చేలా స్పీకర్ చూడాలని కోరారు. తన కళ్లల్లోకి చూసి మాట్లాడే ధైర్యం వాళ్లకు ఉండదని, టీజీఐఐసీ భూముల్లో జరిగిన అక్రమాలను బడ్జెట్ సెషన్‌లో బయటపెడతామని స్పష్టం చేశారు.

## మరి హరీశ్‌రావు ఎలా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు?'..

హైదరాబాద్: మాజీ మంత్రి హరీశ్‌రావుపై రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మరోసారి తీవ్ర విమర్శలు చేశారు. అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్‌కు ఏ ప్రభుత్వం అనుమతి ఇచ్చినా అది తప్పేనని, అలాంటప్పుడు హరీశ్‌రావు మామ భూముల విషయంలో రిజిస్ట్రేషన్ ఎలా జరిగిందని ప్రశ్నించారు. "అప్పుడు నీ బుద్ధి ఎక్కడికి పోయింది?" అని హరీశ్‌రావును ఉద్దేశించి వ్యాఖ్యానించారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో ఇష్టాగోష్ఠిలో మాట్లాడిన పొంగులేటి.. తన మామ భూములకు గత కాంగ్రెస్ ప్రభుత్వమే ఎన్‌ఓసీ ఇచ్చిందన్న హరీశ్‌రావు వ్యాఖ్యలపై స్పందించారు. అసైన్డ్ భూములకు అనుమతి ఇవ్వడం చట్టబద్ధం కాదని, ఏ ప్రభుత్వం అలా చేసినా తప్పేనని అన్నారు. ఆ విషయం హరీశ్‌రావుకు తెలియదా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి భూదాన్ భూమిని నకిలీ ఎన్‌ఓసీతో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని పొంగులేటి ఆరోపించారు. అది కూడా తప్పేనని అన్నారు. మాజీ మంత్రి గంగుల కమలాకర్ విషయంలోనూ నిషేధిత భూమి రిజిస్ట్రేషన్ జరిగిందని ఆరోపించారు. హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో స్టేటస్‌కో ఉత్తర్వులు ఉన్నప్పటికీ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ భూమిని ఏ సర్కార్ రిజిస్ట్రేషన్ చేసినా అది తప్పేనని స్పష్టం చేశారు. 22ఏ నిషేధిత జాబితాపైనా పొంగులేటి కీలక వివరాలు వెల్లడించారు. ఈ జాబితాలో ఉన్న భూముల్లో సుమారు నాలుగు లక్షల ఎకరాలు మాత్రమే పట్టా భూములని, మిగిలిన భూమంతా ప్రభుత్వ భూమేనని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 22ఏ జాబితా నుంచి 47,440 ఎకరాలు తగ్గించినట్లు అసెంబ్లీలో ఇప్పటికే వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన భూ అక్రమాలపై త్వరలోనే పూర్తి వివరాలు బయటపెడతామని పొంగులేటి తెలిపారు. 22ఏ భూముల వ్యవహారంపై ప్రభుత్వం త్వరలో కీలక నిర్ణయాలు తీసుకోనుందని చెప్పారు.

## తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని ఆ ఇద్దరూ మళ్లీ అధికారంలోకి తెస్తారు

సభ నుంచి సస్పెన్షన్‌కు గురయ్యారని ఆరోపించారు. బీఆర్ఎస్ నేతలకు శాసనసభ ప్రజాస్వామ్య నియమావళి, సభ నిర్వహణ అస్సలు నచ్చవని విమర్శించారు. తమ పదేళ్ల పాలనలో అసెంబ్లీని అతి తక్కువ రోజులు నడిపిన చరిత్ర బీఆర్ఎస్‌దేనని, ఇప్పుడు ప్రజా ప్రభుత్వం పారదర్శకంగా సుదీర్ఘంగా సభను నిర్వహిస్తుంటే తట్టుకోలేక పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. సభాపతి స్థానాన్ని అవమానిస్తూ, విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ వార్తల్లో నిలిచేందుకు బీఆర్ఎస్ ప్రజాస్వామ్య వ్యవస్థలను బలిచేస్తోందని శ్రీధర్ బాబు దుయ్యబట్టారు.

## పపువా న్యూగినియాలో అద్భుతం... 40 ఏళ్ల తర్వాత మళ్లీ కనిపించిన అరుదైన చేప

ఢిల్లీ : దాదాపు 40 ఏళ్లుగా కనుమరుగైపోయిందని భావించిన ఒక అరుదైన మంచినీటి చేప తిరిగి ప్రత్యక్షమైంది. శాస్త్రవేత్తలు 1985లో చివరిసారిగా గుర్తించిన ఈ 'స్పినాక్ పైప్‌ఫిష్'ను పపువా న్యూగినియాలోని సెపిక్ నదిలో తాజాగా కనుగొన్నారు. స్థానిక ప్రజల సహకారం, వారి పరిజ్ఞానం వల్లే ఈ అరుదైన చేప ఉనికి బయటపడటం విశేషం. ఈ ఏడాది జూన్ నెలలో ఈ చేప కోసం గాలిస్తున్న పరిశోధకుల బృందం, ఫలితం లేక నిరాశతో వెనుదిరగడానికి సిద్ధమైన చివరి రోజున ఈ అద్భుతం చోటుచేసుకుంది. ఇంబండో గ్రామానికి చెందిన హెలెన్ అసు అనే స్థానిక మహిళ, రొయ్యల కోసం తన సంప్రదాయ చేతి వల 'ఉంబెన్'తో వేటాడుతుండగా రెండు పైప్‌ఫిష్ లు చిక్కాయి. పరిశోధకురాలు జెర్రికా ఏజ్‌బిగో వాటిని ఫోటోలు తీసి నిపుణులకు పంపగా, వారు అది స్పినాక్ పైప్‌ఫిష్ అని ధ్రువీకరించారు. సముద్ర గుర్రాల జాతికి చెందిన ఈ చేప సన్నని శరీరం, పొడవాటి ముట్టెతో విభిన్నంగా ఉంటుంది. ఆకుపచ్చ-గోధుమ రంగులో ఉండటం వల్ల నది ఒడ్డున ఉండే జలచర మొక్కలలో ఇది సులభంగా కలిసిపోతుంది. సముద్ర గుర్రాల మాదిరిగానే, మగ చేపలు తమ కడుపులోని సంచిలో పిల్లలను మోయడం వీటి ప్రత్యేక లక్షణం. శాస్త్రవేత్తలు దీనిని 'అంతరించిపోయిన చేపల' జాబితాలో చేర్చినప్పటికీ, స్థానిక ప్రజలకు దీని ఉనికి గురించి ఎప్పటి నుంచో తెలుసు. వారు దీనిని 'కరువెంగ్', 'ఇనాప్' వంటి స్థానిక పేర్లతో పిలుచుకుంటారు. దీన్ని బట్టి, శాస్త్రీయ రికార్డులలో లేనప్పటికీ ఈ జాతి ఆ ప్రాంతంలో మనుగడ సాగిస్తోందని అర్థమవుతోంది. ప్రస్తుతం పరిశోధకులు ఈ చేపల జీవనశైలి, ఇతర అంశాలపై మరింత లోతైన అధ్యయనం చేసేందుకు సన్నద్ధమవుతున్నారు.

## షహజాద్ భట్టి నెట్‌వర్క్'ను ఉగ్రవాద సంస్థగా ప్రకటించిన కేంద్రం

**కేంద్రం హిట్ లిస్ట్ లో 'షహజాద్ భట్టి నెట్‌వర్క్'- ఉపా చట్టం పరిధిలోకి నెట్‌వర్క్- ఉగ్రవాదంపై జీరో టాలరెన్స్ విధానంలో భాగంగానే నిర్ణయం తీసుకున్నట్లు అమిత్ షా ప్రకటన**

ఢిల్లీ : పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న 'షహజాద్ భట్టి నెట్‌వర్క్' (ఎస్ బీఎన్)పై కేంద్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. ఈ సంస్థను ఉగ్రవాద సంస్థగా ప్రకటిస్తూ కేంద్ర హోం శాఖ ప్రకటించింది. ఈ మేరకు బుధవారం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఉగ్రవాదంపై ప్రధాని మోదీ అనుసరిస్తున్న 'జీరో టాలరెన్స్' విధానంలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. ఈ మేరకు అమిత్ షా 'ఎక్స్' వేదికగా ఒక పోస్టు పెట్టారు. "ఈ నెట్ వర్క్ , అంతర్జాతీయ సరిహద్దుల గుండా ఆయుధాలు, పేలుడు పదార్థాలు, డ్రగ్స్ స్మగ్లింగ్‌కు పాల్పడుతోంది. అంతేకాదు, అమాయక యువతను, చిన్నపాటి నేరస్థులను తీవ్రవాదం వైపు ప్రేరేపిస్తుంది. భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థను, మత సామరస్యాన్ని లక్ష్యంగా చేసుకుని విద్వేషపూరిత డిజిటల్ మాధ్యమాల్లో విద్వేషపూరిత కంటెంట్‌ను ప్రచారం చేస్తోంది. ఈ నెట్ వర్క్ అక్రమ కార్యకలాపాలపై ఉపాతో పాటు భారతీయ న్యాయ సంహిత, ఆయుధాల చట్టం, ఆస్తుల ధ్వంసం నిరోధక చట్టం వంటి పలు చట్టాల కింద కేసులు నమోదయ్యాయి."
- అమిత్ షా, కేంద్ర హోంమంత్రి

దోపిడీలతో మొదలు పెట్టి నేర ప్రపంచంలోకి

పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌కు చెందిన షహజాద్ భట్టీ దోపిడీలతో మొదలు పెట్టి నేర ప్రపంచంలోకి అడుగుపెట్టాడు. లాహోర్ అండర్‌వరల్డ్ నెట్‌వర్క్‌లోనూ అతడి పేరు వినిపించింది. అయితే, వర్గాల సమాచారం ప్రకారం, భట్టి పాకిస్థాన్ ఇంటర్ సర్వీసెస్ ఇంటెలిజెన్స్ (ఐఎస్ఐ)తో సంబంధం కలిగి ఉన్నాడు. అలాగే, సరిహద్దు గుండా ఆయుధాలు, మాదకద్రవ్యాలు,

# తిరుమల బ్రహ్మోత్సవాలు - వైభవంగా శ్రీవారి చిన్నశేష వాహన సేవ

మొదటి పేజీ తరువాయి

పాల్గొని స్వామివారికి కర్పూర హారతులు సమర్పించారు. ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు: చిన్నశేష వాహనసేవ సందర్భంగా తిరుమలలో వివిధ రాష్ట్రాల కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. శ్రీ మలయప్పస్వామివారు దేవేరులతో కలిసి చిన్నశేష వాహనంపై తిరుమాడ వీధుల్లో విహరిస్తూ భక్తులకు దివ్యదర్శనమిచ్చారు. స్వామివారి వాహనసేవకు ముందు దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన కళాకారులు తమతమ సంప్రదాయ కళారూపాలను భక్తి, సంగీతం, నృత్య సమ్మేళనంతో ప్రదర్శించి భక్తులను పరవశింపజేశారు. ఈ సందర్భంగా 9 రాష్ట్రాలకు చెందిన 20 కళాబృందాల నుంచి 539 మంది కళాకారులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా, తమిళనాడు, పశ్చిమబెంగాల్, అస్సాం, మహారాష్ట్ర, పుదుచ్చేరి, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన కళాకారులు తమ ప్రాంతాల కళా



సంప్రదాయాలను తిరుమలలో ఆవిష్కరించారు. రాత్రి 7 గంటలకు హంస వాహనసేవ జరగనుంది. బ్రహ్మోత్సవాల్లో భాగమైన సీఎం: శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం సాయంత్రం కుటుంబసభ్యులతో కలిసి పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు స్వామివారికి సీఎం హోదాలో 15వ సారి పట్టు వస్త్రాలు సమర్పించారు. శ్రీవారి దర్శనానంతరం ఆలయ రంగనాయకుల మండపంలో సీఎంకు పండితులు వేదాశీర్వచనం అందించారు. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో రవిచంద్ర స్వామివారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు. మరోవైపు తిరుమలలో మలయప్పస్వామి బ్రహ్మోత్సవాలు వైభంగా జరుగుతున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు, కుటుంబ సభ్యులు పెద్దశేష వాహన సేవలో పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాలకు శాస్త్రోక్తంగా అంకురార్పణ: తిరుమల శ్రీవారి ఆలయంలో సెప్టెంబర్ 15 నుంచి 23వ తేదీ వరకు జరుగనున్న శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు సోమవారం శాస్త్రోక్తంగా అంకురార్పణ జరిగింది. ఇందులో భాగంగా శ్రీవారి తరఫున సేనాధిపతి అయిన శ్రీ విష్వక్సేనులవారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగింపుగా వెళ్లి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షించారు. అనంతరం అంకురార్పణ కార్యక్రమాల్లో భాగంగా ఆలయంలోని యాగశాలలో భూమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి పుట్టమన్నులో నవధాన్యాలను నాటారు. వైఖానస ఆగమోక్తంగా అంకురార్పణ ఘట్టం నిర్వహించారు.

## తెలంగాణలో సెమీ కండక్టర్ల పరిశ్రమల ఏర్పాటుకు సిద్ధం
# సీఎం రేవంత్ రెడ్డితో తెలిపిన సింగపూర్ బృందం

మొదటి పేజీ తరువాయి

రేవంత్ రెడ్డితో ప్రత్యేకంగా భేటీ నిర్వహించింది. ఈ నేపథ్యంలో తెలంగాణలో పెట్టుబడులు పెట్టడమే కాకుండా రాష్ట్రాభివృద్ధికి అవసరమైన ఆర్థిక సహాయం అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారిని కోరారు. దీంతో పాటు రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూలించే అంశాలు, ప్రభుత్వం చేపడుతున్న ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల గురించి కూడా సీఎం వారికి సమగ్రంగా వివరించారు.

మూసీ పునరుజ్జీవంతో నైట్ ఎకానమీకి ప్రోత్సాహం

సమావేశంలో సింగపూర్ ప్రతినిధి బృందానికి సీఎం రేవంత్ రెడ్డి మూసీ నది పునరుజ్జీవనం, ఫ్యూచర్ సిటీ అభివృద్ధి ప్రణాళికలను వివరించారు. మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు మొదటి దశలో భాగంగా మూసీ, ఈసీ నదుల సంగమ స్థలమైన గాంధీ సరోవరం వరకు పనులు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. నదీతీర అభివృద్ధితో పాటు నైట్ ఎకానమీ వ్యవస్థను ప్రోత్సహించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ముఖ్యమంత్రి పేర్కొన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీని పూర్తిస్థాయి నెట్ జీరో నగరంగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు కూడా వారితో సీఎం రేవంత్ రెడ్డి వివరించారు.

### గ్లోబల్ సమ్మిట్‌కు ఆహ్వానం

హైదరాబాద్ నగరాన్ని కేవలం పర్యాటక కేంద్రంగానే కాకుండా గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని సీఎం రేవంత్ రెడ్డి సింగపూర్ ప్రతినిధులతో వివరించారు. హార్వర్డ్, ఆక్స్‌ఫర్డ్, ఎంఐటీ, లండన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ వంటి ప్రతిష్టాత్మక అంతర్జాతీయ విద్యాసంస్థలు ఇప్పటికే హైదరాబాద్‌లో ఆఫ్‌షోర్ క్యాంపస్‌లను ఏర్పాటు చేయడానికి అంగీకరించాయని వారికి తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర అభివృద్ధికి ఆర్థిక సేవలు అందించడం, పెట్టుబడుల గురించి ముఖ్యమంత్రి కోరగా సింగపూర్ ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు. ఈ నేపథ్యంలో రాబోయే డిసెంబర్‌లో ఫ్యూచర్ సిటీలో



ప్రభుత్వం నిర్వహించనున్న ప్రతిష్టాత్మక తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ కు సింగపూర్ ప్రతినిధి బృందాన్ని ముఖ్యమంత్రి ఆహ్వానించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని సీఎం భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారు రామకృష్ణారావుతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## ప్రైవేటుకు దీటుగా సర్కారీ బడులు.. నెల్లూరులో ఆధునిక పాఠశాలలను ప్రారంభించిన మంత్రి లోకేశ్

మొదటి పేజీ తరువాయి

అమరావతి : రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా తీర్చిదిద్దే లక్ష్యంలో భాగంగా నెల్లూరు నగరంలో మరో ముందడుగు పడింది. కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధులతో అత్యంత ఆధునికంగా అభివృద్ధి చేసిన రెండు ప్రభుత్వ పాఠశాలలను రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆయన నెల్లూరు చేరుకోగా, మున్సిపల్ శాఖ మంత్రి పి. నారాయణ, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సహా పలువురు జిల్లా టీడీపీ నేతలు, కార్యకర్తలు ఆయనకు ఘనస్వాగతం పలికారు. ముందుగా నెల్లూరు స్టోన్‌హౌస్‌పేటలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి చెందిన వీపీఆర్ ఫౌండేషన్ అందించిన రూ.8.3 కోట్ల ఆర్థిక సహకారంతో సమూలంగా ఆధునికీకరించిన ఆర్.ఎస్.ఆర్. మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ నూతన భవనాలను మంత్రి లోకేశ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం పాఠశాల ప్రాంగణమంతా కలియతిరిగి విద్యార్థులతో ముచ్చటించారు. తరగతి గదులు, ప్రయోగశాలలు, డైనింగ్ హాల్‌ను పరిశీలించి, మధ్యాహ్న భోజనం నాణ్యతపై ఆరా తీశారు. బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని విద్యార్థులను



ప్రోత్సహించారు.

### కార్పొరేట్ హంగులతో ఆర్ఎస్ఆర్ స్కూల్

వీపీఆర్ ఫౌండేషన్ నిధులతో రెండు అంతస్తుల్లో నిర్మించిన ఈ పాఠశాలలో మొత్తం 43 తరగతి గదులను అందుబాటులోకి తెచ్చారు. డిజిటల్ బోధన కోసం ప్రతి గదిలో ఎల్ఈడీ స్క్రీన్లు, ఆధునిక బెంచీలు ఏర్పాటు చేశారు. కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా, విద్యార్థులకు ప్రయోగాత్మక, సాంకేతిక విద్య అందించేందుకు ప్రత్యేకంగా కంప్యూటర్, రోబోటిక్స్, ఆస్ట్రో, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ ల్యాబ్‌లను సిద్ధం చేశారు. విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీసేందుకు ఆర్ట్, మ్యూజిక్, డ్యాన్స్ రూమ్‌లను కూడా ఏర్పాటు చేయడం విశేషం. చదువుతో పాటు క్రీడలకు కూడా పెద్దపీట వేస్తూ పాఠశాలలో ఎకరం విస్తీర్ణంలో విశాలమైన క్రీడా ప్రాంగణాన్ని అభివృద్ధి చేశారు. ఇందులో ఫుట్‌బాల్, వాలీబాల్, బ్యాడ్మింటన్ కోర్టులతో పాటు సుమారు 21 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో సింథటిక్ కోర్టును, అవుట్‌డోర్ జిమ్‌ను కూడా ఏర్పాటు చేశారు. అనంతరం మూలపేట 39వ డివిజన్‌లో రూ.13.4 కోట్ల సీఎస్ఆర్ నిధులతో ఆధునీకీకరించిన దేవిరెడ్డి శారద (డీఎస్ఆర్) ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవనాలను కూడా లోకేశ్ ప్రారంభించారు.

### ఫలితాలపై దృష్టి పెట్టండి: మంత్రి లోకేశ్

పాఠశాలల ప్రారంభోత్సవం అనంతరం, ఆర్.ఎస్.ఆర్. పాఠశాల పనితీరుపై ప్రధానోపాధ్యాయుడు, ఇతర అధికారులతో మంత్రి లోకేశ్ సమీక్ష నిర్వహించారు. కేవలం భవనాలు నిర్మిస్తే సరిపోదని, విద్యా ప్రమాణాలు, ఫలితాలు కూడా మెరుగుపడాలని స్పష్టం చేశారు. గతేడాది పదో తరగతిలో కేవలం 60.19 శాతం ఉత్తీర్ణత మాత్రమే నమోదవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల హాజరు, ఎన్‌రోల్‌మెంట్ ఎందుకు తగ్గుతున్నాయని ఆరా తీశారు. ప్రైవేట్ పాఠశాలలతో పోటీపడి ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ పి.షరణి, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## UPI ఛార్జీలపై కాంగ్రెస్ విమర్శలు- NOTAకు మోదీ కొత్త నిర్వచనం ఇచ్చారంటూ ఎద్దేవా!

మొదటి పేజీ తరువాయి

పోటీ పరిస్థితులు ఏర్పడ్డాయని విమర్శించిందని జైరాం రమేశ్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తాజాగా 0.4 శాతం ఎండీఆర్ ఎందుకు నిర్ణయించారో కేంద్రం వివరించాలని కోరారు. యూపీఐ ఛార్జీలపై 0.4 శాతం ఎండీఆర్ విధించడం వెనక కారణమేంటని జైరాం రమేశ్ ప్రశ్నించారు. డెబిట్ కార్డుల ఎండీఆర్ కూడా ఇదే స్థాయిలో ఉండటంతో అమెరికా కార్డు కంపెనీలు యూపీఐతో పోటీ పడేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారా? అని ఆయన సందేహం వ్యక్తం చేశారు. యూపీఐని ఆర్థికంగా 'సస్టెయినబుల్'గా మార్చడమే లక్ష్యమని ప్రభుత్వం చెబుతున్న నేపథ్యంలో ఆ వాదనకు ఈ నిర్ణయం ఎలా దోహదపడుతుందో చెప్పాలని ఆయన కోరారు.

### అమెరికా వాణిజ్య విధానాలపైనా విమర్శలు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం భారత్‌పై అనుసరిస్తున్న విధానాలను కూడా జైరాం రమేశ్ తన విమర్శల్లో ప్రస్తావించారు. భారత్‌పై 100 శాతం సుంకాలకు సంబంధించిన బిల్లును అమెరికా ప్రతినిధుల సభలో ప్రవేశపెట్టనున్నారని, సెనేట్ ఇప్పటికే దానికి ఆమోదం తెలిపిందని పేర్కొన్నారు. అదేవిధంగా భారతీయ వలసదారులపై అమెరికా కఠిన చర్యలు తీసుకుంటోందని ఆయన ఆరోపించారు. హెచ్ -1బీ వీసా వ్యయాలు పెరిగాయని, ఉద్యోగం కోల్పోయినవారిపై భవిష్యత్తులో తక్షణ బహిష్కరణకు సంబంధించిన నిబంధనలు రావచ్చని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలను కాంగ్రెస్ నేత అమెరికా-భారత్ సంబంధాలపై తన రాజకీయ విమర్శల్లో భాగంగా చేశారు.

### 2017 జీఎస్ టీ రిడక్స్ అంటూ మరో విమర్శ

మరో పోస్ట్ లో ఎండీఆర్ నిర్ణయాన్ని 2017 జీఎస్టీ రిడక్స్ గా అభివర్ణించారు. యూపీఐ వ్యవస్థను ఆర్థికంగా నిలకడగా ఉంచేందుకు ఛార్జీలు అవసరమని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, ఈ నిర్ణయం వెనక కారణాలను మరింత స్పష్టంగా వెల్లడించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఆరోపణలకు బీజేపీ స్పందిస్తూ, యూపీఐ వినియోగదారులపై ఎలాంటి ఛార్జీ విధించడం లేదని కేంద్రం స్పష్టంగా చెప్పినప్పటికీ ప్రతిపక్షం తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తోందని విమర్శించింది. దీంతో యూపీఐ ఎండీఆర్ అంశం ప్రస్తుతం ఆర్థిక నిర్ణయాన్ని దాటి రాజకీయ చర్చగానూ మారింది. ఎన్ పీసీఐ కొత్త ఫ్రేమ్‌వర్క్ ప్రకారం



2026 అక్టోబర్ 15 నుంచి రూ.2,000కు మించిన కొన్ని పర్సన్ టు మర్చంట్ (పీ2ఎం) యూపీఐ లావాదేవీలపై 0.4 శాతం ఎండీఆర్ వర్తించనుంది. అధిక విలువైన లావాదేవీలకు గరిష్ఠ ఎండీఆర్ రూ.300గా ఉంటుంది. అయితే వినియోగదారులు యూపీఐ ద్వారా చెల్లింపులు చేయడానికి ఎలాంటి ఛార్జీ చెల్లించాల్సిన అవసరం లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. వ్యక్తి నుంచి వ్యక్తికి జరిగే యూపీఐ లావాదేవీలు కూడా ఉచితంగానే కొనసాగుతాయి. రూ.2,000 వరకు ఉండే వ్యాపార లావాదేవీలకు కూడా కొత్త ఎండీఆర్ వర్తించదు.

## ఇరాన్‌పై యుద్ధం.. అమెరికా ఖజానాకు భారీ షాక్! నెలకు $3 బిలియన్ల అదనపు భారం

మొదటి పేజీ తరువాయి

ఆయుధ నిల్వలపై తీవ్ర ఒత్తిడి

యుద్ధంలో భారీగా ఆయుధాలను వినియోగించడం వల్ల అమెరికా సైనిక నిల్వలు కూడా తగ్గుతున్నాయి. ముఖ్యంగా దీర్ఘశ్రేణి ఖచ్చితత్వ క్షిపణులు సహా కీలక ఆయుధాల వినియోగం వేగంగా పెరిగినట్లు నివేదిక పేర్కొంది. ఈ నిల్వలను తిరిగి భర్తీ చేయడానికి ఐదేళ్ల వరకు సమయం పట్టే అవకాశం ఉందని జదీూ అంచనా వేసింది. దీంతో చైనా-తైవాన్ వంటి మరో పెద్ద సైనిక సంక్షోభం తలెత్తితే అమెరికా సైన్యం తక్షణమే స్పందించే సామర్థ్యంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

### 90 బిలియన్ డాలర్ల అత్యవసర నిధులు?

జూలైలో సెనేట్ విచారణ సందర్భంగా అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ ఆయుధ నిల్వలను తిరిగి నింపేందుకు దాదాపు 90 బిలియన్ డాలర్ల అత్యవసర నిధులు అవసరమని కోరారు. ఆయుధాల కొరత తీవ్రంగా మారే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. ఇదిలా ఉండగా, జదీూ ఆడిటర్లకు రక్షణ శాఖ పూర్తిస్థాయిలో సహకరించలేదని నివేదిక పేర్కొంది.

### హోర్ముజ్‌పై దాడులతో ఇంధన సంక్షోభం

ప్రపంచ చమురు రవాణాలో కీలకమైన మార్గమైన హోర్ముజ్ జలసంధి చుట్టూ దాడులు, ఉద్రిక్తతలు ప్రపంచ ఇంధన మార్కెట్‌పై ప్రభావం చూపుతున్నాయి. యుద్ధానికి ముందు ప్రపంచ చమురు సరఫరాలో సుమారు ఐదో వంతు ఈ మార్గం గుండా రవాణా



అయ్యేది. సరఫరాలు తగ్గడంతో చమురు, డీజిల్ ధరలు గణనీయంగా పెరిగాయి. అయితే జదీూ తాజా లెక్కల్లో ఇటీవల జరిగిన కొన్ని హోర్ముజ్ దాడులు, అమెరికా సైనిక స్థావరాలపై జరిగిన దాడుల ఖర్చు పూర్తిగా చేర్చలేదు. అలాగే యుద్ధానికి నిధులు సమకూర్చేందుకు భవిష్యత్తులో తీసుకునే రుణాల వడ్డీ వ్యయాలు కూడా ఇందులో లేవు. దీంతో వాస్తవ మొత్తం మరింత పెరిగే అవకాశం ఉంది.

### అమెరికా బడ్జెట్‌పైనా భారం

ఇప్పటికే అమెరికా ఆర్థిక లోటు భారీ స్థాయిలో ఉంది. 2026 ఆర్థిక సంవత్సరం తొలి 11 నెలల్లో ఫెడరల్ బడ్జెట్ లోటు 2 ట్రిలియన్ డాలర్లకు చేరిందని జదీూ సెప్టెంబర్ 9న తెలిపింది. ఈ నేపథ్యంలో ఇరాన్ యుద్ధానికి పెరుగుతున్న వ్యయం ప్రభుత్వ ఆర్థిక ఒత్తిడిని మరింత పెంచుతోంది. ఇరాన్ యుద్ధంలో ఇప్పటివరకు 18 మంది అమెరికా సైనికులు మరణించినట్లు =వఙ్వతీం పేర్కొంది. యుద్ధం కొనసాగుతున్న కొద్దీ మానవ నష్టం, ఆయుధాల పునఃభర్తీ, ఇంధన ధరలు, ద్రవ్యోల్బణం, ప్రభుత్వ వ్యయం వంటి అంశాలు అమెరికాకు కీలక సవాళ్లుగా మారుతున్నాయి. ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్ యుద్ధాలతో పోలిస్తే ప్రస్తుత వ్యయం ఇంకా చాలా తక్కువగానే ఉన్నప్పటికీ, ఆరు నెలల్లోనే 38 బిలియన్ డాలర్ల వ్యయం, నెలకు మరో 3 బిలియన్ల పెరుగుదల అంచనా వేయడం అమెరికా ఆర్థిక, రక్షణ వ్యవస్థలపై యుద్ధ ప్రభావం ఎంత వేగంగా పెరుగుతోందో సూచిస్తోంది.

# ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్ డేట్స్ వచ్చేశాయ్..

## డిస్కౌంట్లు చూస్తే నోరెళ్లబెట్టాల్సిందే..




ప్రముఖ ఈ కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ తమ ప్రతిష్టాత్మక బిగ్ బిలియన్ డేస్ సేల్ 2026 తేదీలను అధికారికంగా ప్రకటించింది. అక్టోబర్ 9 నుంచి దేశవ్యాప్తంగా ఈ మెగా సేల్ ప్రారంభం కానుండగా, స్పెషల్ మెంబర్లకు ఒక రోజు ముందే అంటే అక్టోబర్ 8 నుంచే ఎర్లీ యాక్సెస్ లభించనుంది. బ్యాంక్ కార్డులపై 10శాతం డిస్కౌంట్లతో పాటు పాటు వేటిపై అదిరిపోయే ఆఫర్లు ఉన్నాయనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.. ఆన్‌లైన్ షాపింగ్ ప్రియులు ఎప్పుడెప్పుడా అని ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్ సేల్ డేట్స్ వచ్చేశాయి. ఈ మెగా సేల్ అక్టోబర్ 9 నుంచి ప్రారంభం కానున్నట్లు ఫ్లిప్‌కార్ట్ అధికారికంగా ప్రకటించింది. ఇందుకు సంబంధించి ఫ్లిప్‌కార్ట్ తమ ప్లాట్‌ఫామ్‌లో ప్రత్యేక మైక్రోసైట్‌ను లైవ్ చేస్తూ, బ్యాంక్ డిస్కౌంట్లు, ప్రత్యేక ఆఫర్ల వివరాలను వెల్లడించింది. సాధారణ యూజర్ల కంటే ఒక రోజు ముందుగానే ప్లస్ మెంబర్స్‌కు ఈ సేల్ అందుబాటులోకి రానుంది. ఫ్లిప్‌కార్ట్ ప్లస్ , ఫ్లిప్‌కార్ట్ బ్లాక్ సభ్యులు, ఫ్లిప్‌కార్ట్ క్రెడిట్ కార్డ్ హోల్డర్లకు ఈ 24 గంటల ఎర్లీ యాక్సెస్ లభిస్తుంది. ప్రధాన సేల్ ప్రారంభం కాకముందే పరిమిత స్టాక్ ఉండే హాట్ డీల్స్‌ను దక్కించుకునే అవకాశం వీరికి దక్కుతుంది.

### బ్యాంక్ ఆఫర్లు -- క్యాష్‌బ్యాక్ ప్రయోజనాలు

మైక్రోసైట్‌లో పొందుపరిచిన సమాచారం ప్రకారం కస్టమర్లకు భారీ ఆర్థిక రాయితీలు లభించనున్నాయి.

తక్షణ డిస్కౌంట్: యాక్సిస్ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ కార్డులను ఉపయోగించి చేసే కొనుగోళ్లపై గరిష్టంగా 10శాతం తక్షణ తగ్గింపు లభిస్తుంది.

ఫ్లిప్‌కార్ట్ యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్ కార్డ్: ఈ కార్డు వినియోగదారులు అదనంగా 10 శాతం వరకు పొదుపు చేయవచ్చు.

సూపర్ మనీ : మొదటి లావాదేవీపై 10శాతం క్యాష్‌బ్యాక్ అందించనున్నారు.

యూపీఐ, ఇతర ప్రముఖ పేమెంట్ గేట్‌వేల ద్వారా చెల్లింపులు జరిపే వారికి సైతం ప్రత్యేక క్యాష్‌బ్యాక్ ప్రయోజనాలు ఉంటాయని సంస్థ తెలిపింది.

### ఏయే విభాగాల్లో భారీ తగ్గింపులు?

నిర్దిష్ట ఉత్పత్తుల వారీగా ఇంకా ధరలను అధికారికంగా ప్రకటించనప్పటికీ, ఎలక్ట్రానిక్స్, హోమ్ అప్లైయన్స్‌పై భారీ తగ్గింపులు ఉండనున్నట్లు స్పష్టమైంది. స్మార్ట్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, పీసీలు, ట్రూ వైర్‌లెస్ స్టీరియో ఆడియో డివైజ్‌లతో పాటు స్మార్ట్‌వాచ్‌లు, స్మార్ట్ హోమ్ అప్లయన్సెస్, రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషీన్లు వంటి గృహోపకరణాలపై భారీ డిస్కౌంట్స్ ఉండనున్నాయి.

### ఐఫోన్, శాంసంగ్ డీల్స్

కొత్త మొబైల్ కొనాలనుకునే వారికి బిగ్ బిలియన్ డేస్ సేల్ అత్యుత్తమ వేదిక కానుంది.

ఆపిల్ ఐఫోన్లు: ఇటీవల ఆపిల్ కొత్త ఐఫోన్ 18 ప్రో సిరీస్‌ను ఆవిష్కరించిన నేపథ్యంలో మునుపటి మోడళ్లయిన ఐఫోన్ 16, ఐఫోన్ 17 సిరీస్‌లపై అదిరిపోయే ప్రైస్ కట్స్ వచ్చే అవకాశం ఉంది.

శాంసంగ్ గెలాక్సీ: శాంసంగ్ ప్రీమియం ఫ్లాగ్‌షిప్ గెలాక్సీ ఎస్26 సిరీస్‌పై కూడా ఆకర్షణీయమైన ఎక్స్ఛేంజ్ బోనస్‌లు, ధరల తగ్గింపు ఉండవచ్చని టెక్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అయితే అంతర్జాతీయంగా మెమరీ చిప్‌ల కొరత నెలకొన్నందున కొన్ని ఫోన్ల లభ్యత, తుది ధరలపై ప్రభావం పడే అవకాశం ఉంది.

సేల్ ప్రారంభ సమయం దగ్గరపడే కొద్దీ నిర్దిష్ట ప్రోడక్ట్ డీల్స్‌ను ఫ్లిప్‌కార్ట్ ఒక్కొక్కటిగా రివీల్ చేయనుంది. పండుగ సీజన్ షాపింగ్ కోసం వినియోగదారులు ఇప్పటి నుంచే తమ విష్‌లిస్ట్‌లను సిద్ధం చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

# మహిళలు ఇంట్లోనే ఉంటూ లక్షలు సంపాదించే బిజినెస్ ఐడియాలు జీరో రిస్క్ సూపర్ ప్రాఫిట్



సొంత కాళ్లపై నిలబడి ఆర్థిక స్వాతంత్ర్యం సాధించాలనే తపన నేడు ప్రతి ఒక్కరిలోనూ కనిపిస్తోంది. భారీగా పెట్టుబడులు పెట్టి, పెద్ద దుకాణాలు ఏర్పాటు చేస్తేనే వ్యాపారం సాధ్యమవుతుందనే భావనను ప్రస్తుత డిజిటల్ యుగం పూర్తిగా మార్చేసింది. ఇంటి బాధ్యతలను నిర్వర్తిస్తూనే స్వయం సమృద్ధి సాధించాలనుకునే మహిళలకు , యువతకు అతి తక్కువ బడ్జెట్‌తో అద్భుతమైన మార్గాలు అందుబాటులోకి వచ్చాయి. అవేంటో ఈ స్టోరీలో తెలుసుకుందాం.. సొంతంగా సంపాదించి ఆర్థిక స్వాతంత్ర్యం సాధించాలనే కోరిక ప్రతి ఒక్కరిలోనూ ఉంటుంది. ముఖ్యంగా ఇంటి బాధ్యతలను నిర్వర్తిస్తూనే స్వయం సమృద్ధి సాధించాలనుకునే మహిళలకు, స్వల్ప పెట్టుబడితో ఏదైనా చేయాలనుకునే వారికి ప్రస్తుతం అనేక అవకాశాలు అందుబాటులో ఉన్నాయి. వ్యాపారం చేయాలనే ఆసక్తి ఉన్నప్పటికీ.. ఏమి చేయాలి? ఎలా మొదలుపెట్టాలి? అనే డౌట్ చాలామందిని వెనక్కి లాగుతుంది. అయితే ఎక్కువ పైసలు అవసరం లేకుండా, కేవలం రూ.1 లక్షలోపు బడ్జెట్‌తో మీ ఇంటి నుంచే ప్రారంభించగల 4 లాభదాయకమైన వ్యాపార ఆలోచనలు ఇక్కడ ఉన్నాయి.

### హోమ్‌మేడ్ ఫుడ్ క్లౌడ్ కిచెన్

ప్రస్తుత బిజీ జీవనశైలిలో ఇంట్లో వండిన స్వచ్ఛమైన, పరిశుభ్రమైన ఆహారానికి విపరీతమైన గిరాకీ ఉంది. ఇంటి వంటగదిలోని ప్రాథమిక వస్తువులతోనే చిన్న స్థాయిలో దీన్ని ప్రారంభించవచ్చు.

అవకాశాలు: ఆఫీసు ఉద్యోగులు, విద్యార్థుల కోసం లంచ్ బాక్స్ సర్వీస్, హోమ్ బేకరీ, సాంప్రదాయ పిండివంటలు.

మార్కెటింగ్ వ్యూహం: స్విగ్గీ, జొమాటో వంటి ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్‌లు లేదా వాట్సాప్ గ్రూపుల ద్వారా స్థానిక కస్టమర్లను సులభంగా చేరుకోవచ్చు.

# ప్రాణం పోతే కానీ పట్టించుకోరా?

## మృత్యుకుహరంగా మారిన కల్వర్టు..

## పత్రికల్లో వార్తలొచ్చినా చలనం లేని యంత్రాంగం!



రామకృష్ణాపూర్ (వాస్తవ గమ్యం), సెప్టెంబర్ 16: రామకృష్ణాపూర్ పరిధిలోని శివాజీ నగర్, హనుమాన్ నగర్ కాలనీల మధ్య ఉన్న కల్వర్టు పూర్తిగా శిథిలావస్థకు చేరి నిత్యం మృత్యుఘంటికలు మోగిస్తోంది. నిత్యం వందలాది మంది పాఠశాల విద్యార్థులు, స్థానిక కాలనీవాసులు రాకపోకలు సాగించే ప్రధాన రహదారి కావడంతో, ఏ క్షణంలో ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని స్థానికులు బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల ధాటికి కల్వర్టు పునాదులు బలహీనపడి మరింత ప్రమాదకరంగా మారింది. ముఖ్యంగా రాత్రి వేళల్లో వీధి దీపాలు సరిగా వెలగకపోవడం, రక్షణ గోడలు లేకపోవడంతో వాహనదారులు, పాదచారులు కల్వర్టులో పడి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం పొంచి ఉంది.సమస్య తీవ్రతపై గత 20 రోజులుగా వివిధ దినపత్రికల్లో ఛాయాచిత్రాలతో సహా కథనాలు ప్రచురితమైనప్పటికీ, సంబంధిత అధికారుల్లో ఏమాత్రం చలనం కనిపించడం లేదు. కనీసం ప్రమాద హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేయకపోవడం వారి బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని స్థానికులు మండిపడుతున్నారు. ఎవరైనా ప్రాణాలు కోల్పోతే కానీ స్పందించరా?" అంటూ మున్సిపల్ అధికారుల తీరుపై కాలనీవాసులు తీవ్ర అసంతృప్తి, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, యుద్ధప్రాతిపదికన కల్వర్టుకు అవసరమైన మరమ్మతులు చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని శివాజీ నగర్, హనుమాన్ నగర్ వాసులు ముక్తకంఠంతో వేడుకుంటున్నారు.

# హయత్‌నగర్‌లో షెడ్ల నిర్మాణాల జోరు!

## విజయవాడ హైవేకు ఆనుకునే భారీ షెడ్డు..

## అనుమతులపై స్థానికుల అనుమానాలు

## నిర్మాణాలు సాగుతున్నా తనిఖీలు లేవా?

## టౌన్‌ప్లానింగ్, మున్సిపల్ అధికారులపై ప్రశ్నల వర్షం



హయత్‌నగర్ /నేటి దిక్సూచి : హయత్‌నగర్ పరిధిలో షెడ్ల నిర్మాణాలు వరుసగా కొనసాగుతున్నాయనే ఆరోపణలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. తాజాగా విజయవాడ హైవేకు ఆనుకుని ఓ షెడ్డు నిర్మాణం చేపడుతున్నప్పటికీ సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేయడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. బహిరంగంగా నిర్మాణ పనులు జరుగుతున్నా అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

### అనుమతులు ఉన్నాయా?

హైవేకు ఆనుకుని నిర్మిస్తున్న ఈ షెడ్డుకు మున్సిపల్, టౌన్‌ప్లానింగ్ శాఖల అనుమతులు ఉన్నాయా? ఆమోదిత ప్లాన్ ప్రకారమే నిర్మాణం జరుగుతోందా? భవన నిర్మాణ నిబంధనలు, రహదారి హద్దులు పాటిస్తున్నారా? అనే అంశాలపై అధికారులు స్పష్టత ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు.



### చర్యలు ఎందుకు లేవు?

నిర్మాణ పనులు కొనసాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహించకపోవడంపై స్థానికులు ప్రశ్నలు సంధిస్తున్నారు. ఫిర్యాదులు లేదా సమాచారం అందితే వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవాలను నిర్ధారించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని వారు అంటున్నారు.

### అనుమానాలకు తావివ్వొద్దు

చర్యలు తీసుకోవడంలో జాప్యం జరుగుతుండటంతో స్థానికుల్లో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అధికారులపై ప్రయోజనాల కోసం చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నప్పటికీ, వాటిని నిర్ధారించే ఆధారాలు బహిరంగంగా లేవు. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు పారదర్శకంగా విచారణ నిర్వహించి వాస్తవాలను వెల్లడించాలని ప్రజలు కోరుతున్నారు.

### టౌన్‌ప్లానింగ్ శాఖ స్పందించాలి

హయత్‌నగర్ పరిధిలో నిర్మాణంలో ఉన్న షెడ్లపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రతి నిర్మాణానికి అనుమతులు ఉన్నాయా? నిబంధనలకు అనుగుణంగా నిర్మాణం జరుగుతోందా? ఉల్లంఘనలు ఉంటే ఎలాంటి చర్యలు తీసుకున్నారు? వంటి వివరాలను అధికారులు ప్రజలకు తెలియజేయాలని కోరుతున్నారు.ప్రజల డిమాండ్ ఒక్కటే: అనుమతులు ఉంటే స్పష్టంగా వెల్లడించాలి.. నిబంధనలకు విరుద్ధంగా ఉంటే చర్యలు తీసుకోవాలి. ఆరోపణలకు తావులేకుండా అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి వాస్తవాలను బయటపెట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# కేవలం లక్ష రూపాయలతో 10 లక్షలు ఎలా సంపాదించాలో తెలుసా?












మనీ సంపాదించాలి అని చాలా మంది అనుకుంటారు కానీ కొంత మంది మాత్రమే ఎక్కువ మొత్తంలో డబ్బును సంపాదించుకుంటారు. దీనికి కారణం సంపాదించడం కాదు, సరైన పద్ధతిలో ఖర్చులు పెట్టుకొని పొదుపు చేయడం. అయితే మీ దగ్గర ఒక్క లక్ష రూపాయలు ఉన్నా సరే వాటితో పదిలక్షలు సంపాదించవచ్చునంట. అది ఎలాగో ఇప్పుడు చూసేద్దాం పదండి.

ఆర్థిక నిపుణులు చెబుతుంటారు. ఎక్కువ సంపాదించే వ్యక్తి ఎప్పుడూ కూడా ధనవంతుడు కాలేడు, ఎవరు అయితే తెలివిగా పెట్టుబడులు పెడుతుంటారో, వారే నిజమైన ధనవంతులు అని, అందువలన మనం ఎంత సంపాదిస్తున్నాం అన్నదానికంటే, దానిని ఎలా పెట్టుబడి పెట్టి, ఎంత వరకు పొదుపు చేస్తున్నాం అనేదే ముఖ్యం. అయితే ఒక లక్ష రూపాయలతో పదిలక్షలు సంపాదించడం ఒక రోజులో లేదా ఒక రాత్రిలో అవ్వదు, కొన్ని సంవత్సరాలు, తెలివైన పెట్టుబడుల వలన అంత సంపాదించుకోవచ్చు.

**1 / 5**

తెలివిగా బిజినెస్ చేయడం వలన మీరు లక్ష రూపాయల నుంచి పదిలక్షలు సంపాదించుకోవచ్చునంట. ముఖ్యంగా ఒక లక్ష రూపాయలతో ఫుడ్ క్లౌడ్ కిచెన్ ప్రారంభించడం, ఇలా చేయడం వలన కేవలం రెండు సంవత్సరాల్లో 10లక్షలు సంపాదించుకోవచ్చు. ఇవే కాకుండా చిన్న చిన్న బిజినెస్‌లు చేయవచ్చు.

**2 / 5**

అంతే కాకుండా మ్యూచువల్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేయడం. ఒక లక్ష రూపాయలను ఒకేసారి ఇన్వెస్ట్ చేయడం కాకుండా, వీటఋశ్రీ ఖీబఅఎం (చీఱట్‌ఎ 50 ×అఎవఞ ఖీబఅఎ) లో ూఞఞ లా పెడితే ఎక్కువ మొత్తంలో డబ్బును సంపాదించుకోవచ్చునంట. ఒక లక్షను ఒకేసారి పెట్టి ప్రతి సంవత్సరం 15 శాతం రిటర్న్ వస్తే అది 10 లక్షలు అవ్వడానికి దాదాపు 16 సంవత్సరాలు పడుతుంది.

**3 / 5**

అయితే అదే లక్ష రూపాయలను నెలకు 5000 చొప్పున పెట్టి ప్రతి నెల యాడ్ చేస్తూ పోవడం వలన 7 లేదా 8 సంవత్సరాల్లో పది లక్షల రూపాయలు మీరు సంపాదించుకోవచ్చునంట. అంతే కాకుండా లక్షరూపాయలను 50 వేలుగా 50 వేలుగా విడగొట్టాలి. అందులో 50 వేలతో బిజినెస్ పెట్టాలి. అది ప్రతి నెలా మీకు ఆదాయం తీసుకొస్తుంది. ఇంకో 50 వేలను నిఫ్టీలో పెట్టి మర్చిపోవాలి. అంతే దాదాపు 10, 12 సంవత్సరాలలో అది మూడు నుంచి నాలుగు రేట్లు ఎక్కువ అవుతుంది.

**4 / 5**

ఇలా చేస్తే చాలా తక్కువ సమయంలో మీరు లక్ష రూపాయలతో సులభంగా ఎక్కువ మొత్తంలో డబ్బును పొదుపు చేసుకోవచ్చును. అయితే కొంత మంది ఎక్కువగా మనీ ఆదా చేయాలి అని ట్రేడింగ్, క్రిప్టోలో వంటి వాటికి అట్రాక్ట్ అవ్వడం, లోన్ తీసుకొని ఇన్వెస్ట్ చేయడం వడ్డీలకు ఇవ్వడం చేస్తుంటారు. కానీ దీని వలన ఎక్కువగా నష్టపోయే ఛాన్స్ ఉందని చెబుతున్నారు ఆర్థిక నిపుణులు. అందువలన ఇవేవి చేయకుండా తెలివిగా పెట్టుబడి పెట్టడం చేయాలంట.

# పీఎఫ్‌పై కేంద్రం బిగ్ అనౌన్స్‌మెంట్ వేతన పరిమితి భారీగా పెంపు 12 ఏళ్ల తర్వాత తొలిసారి..




కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. పీఎఫ్ వేతన పరిమితి పెంపుకు ఆమోదం తెలిపింది. ఇప్పటివరకు రూ.15 వేలుగా ఉండగా.. ఇప్పుడు రూ.25 వేలకు పెంచింది. బుధవారం జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో దీనిని ఆమోదముద్ర వేశారు. దీంతో త్వరలో అందుబాటులోకి రానుంది. కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పీఎఫ్ శాలరీ లిమిట్‌ను రూ.15 వేల నుంచి రూ.25 వేల వేలకు పెంచుతున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు బుధవారం జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. కేబినెట్ దీనికి ఆమోదముద్ర వేయగా.. త్వరలోనే అధికారిక ఉత్తర్వులు విడుదల చేయనున్నారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంతో 51 లక్షల మంది ఉద్యోగులకు లబ్ది చేకూరనుంది. ఈ స్కీమ్ అమలు కోసం రూ.11,339 కోట్లు కేటాయించనున్నట్లు కేంద్రం ప్రకటించింది. ప్రస్తుతం పీఎఫ్ వేతన పరిమితి రూ.15 వేలు మాత్రమే ఉంది. దీంతో రూ.15 వేలు జీతం తీసుకునే పీఎఫ్ పరిధిలో చేరడం తప్పనిసరి కాగా.. ఆపైన జీతం పొందేవారు పీఎఫ్ పరిధిలో చేరడం స్వచ్ఛంధం కాదు. రూ.15 వేలుపైబడి జీతం తీసుకునేవారు యాజమాన్యంతో ఒప్పందం మేరకు పీఎఫ్ పరిధిలో చేరాల్సి ఉంటుంది. ఈ నిర్ణయం వల్ల చాలామంది ఉద్యోగులు పీఎఫ్ ప్రయోజనాలు పొందలేకపోతున్నారు. దీంతో పీఎఫ్ శాలరీ లిమిట్‌ను పెంచాలనే డిమాండ్లు ఉద్యోగ సంఘాల నుంచి ఎప్పటినుంచి వినిపిస్తున్నాయి. ప్రస్తుత అన్ని నగరాల్లో జీతాలు పెరగడంతో.. పీఎఫ్ శాలరీ లిమిట్ కూడా పెంచాలని ఉద్యోగ సంఘాలు ఆందోళనకు కూడా దిగాయి. దీంతో కేంద్రం త్వరలోనే పెంచనుందనే వార్తలు ఎప్పటినుంచో వినిపిస్తుండగా.. ఇప్పుడు ఎట్టకేలకు లైన్ క్లియర్ అయింది. శాలరీ లిమిట్ పెంచడంతో అదనంగా 51 లక్షల మంది ఉద్యోగులకు పీఎఫ్ ప్రయోజనాలు లభించనున్నాయి. దీంతో దేశంలోని ప్రైవేట్ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు పెద్ద శుభవార్తగా చెప్పవచ్చు. బుధవారం ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పీఎఫ్ వేతన పరిమితిని పెంచాలన్న కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వశాఖ ప్రతిపాదనపై కేబినెట్‌లో చర్చించారు. అనంతరం దీనికి ఆమోదముద్ర వేశారు. దేశవ్యాప్తంగా ప్రస్తుతం అన్ని నగరాల్లో ఉద్యోగుల జీతాలు పెరిగాయి. చివరిసారిగా 2014లో వేతన పరిమితి పెంచారు. అప్పటివరకు రూ.6500గా ఉండగా.. 2014లో రూ.15 వేలకు పెంచారు. ఆ తర్వాత 12 ఏళ్ల తర్వాత ఇప్పుడు రూ.15 వేల నుంచి రూ.25 వేలకు పెంచారు.

# సిగరెట్లు తాగేవారికి బ్యాడ్ న్యూస్..

## మరోసారి పెరిగిన ధరలు ఒకేసారి ఎంతంటే..?



ధూమపానం చేసేవారికి బ్యాడ్ న్యూస్. సిగరెట్ ధరలు భారీగా పెరుగుతున్నాయి. ఫిబ్రవరిలో కేంద్రం పొగాపు ఉత్పత్తులపై జీఎస్టీ, అదనపు ఎక్సైజ్ సుంకం పెంచిన దగ్గర నుంచి ధరలు పెరుగుతుండగా.. ఇప్పుడు మరోసారి పెరిగాయి. ఐటీసీ పలు బ్రాండ్లపై ధరలను పెంచుతున్నట్లు ప్రకటించింది. సిగరెట్లు తాగేవారికి బ్యాడ్ న్యూస్. గతంలో కేంద్రం పొగాకు ఉత్పత్తులపై జీఎస్టీ, సుంకాలు పెంచడంతో సిగరెట్ ధరలు ఒకేసారి భారీగా పెరిగిన విషయం తెలిసిందే. కంపెనీలన్నీ సిగరెట్ ధరలు పెంచడంతో ధూమపానం చేసేవారిపై మరింత భారం పడింది. అయితే ఇప్పుడు మరోసారి సిగరెట్ ధరలు పెరిగాయి. ఈ మేరకు ఐటీసీ కంపెనీ పలు బ్రాండ్ల ధరలను పెంచుతున్నట్లు తాజాగా ప్రకటించింది. పెంచిన ధరలతో సిగరెట్ ప్యాక్‌లు ఇప్పటికే మార్కెట్లోకి కూడా వచ్చేశాయి. ఏయే బ్రాండ్లపై ధరలు పెరిగాయనేది ఒకసారి చూద్దాం.

### పెరిగిన క్లాసిక్ కనెక్ట్, గోల్డ్ ఫేక్ సూపర్ స్టార్ ధరలు

క్లాసిక్ కనెక్ట్, గోల్డ్ ఫ్లేక్ సూపర్ స్టార్ సిగరెట్ల బ్రాండ్ల ధరలు మరోసారి పెరిగాయి. ఈ మేరకు ధరలను ఐటీసీ పెంచగా.. కొత్త ధరలతో ప్యాక్‌లు మార్కెట్లోకి వస్తున్నాయి. కేంద్రం జీఎస్టీ, సుంకాలు పెంచిన తర్వాత పలు దఫాలుగా ధరలను పెంచారు. ఇప్పుడు కొద్ది నెలల తర్వాత మరోసారి ధరలను పెంచడంతో సిగరెట్ ప్రియులకు షాక్ తగిలినట్లయింది. దీంతో ఇకపై సిగరెట్ తాగాలంటే మరింత ఎక్కువ వెచ్చించాల్సి వస్తుంది. తాజా పెంపుతో క్లాసిక్ కనెక్ట్ 20 సిగరెట్ల ప్యాక్ ధర ఇంతకుముందు రూ.390గా ఉండగా.. ఇప్పుడు రూ.428కి పెరిగింది. అంటే 9.7 శాతం పెరిగింది. ఇక 2026 ప్రారంభంలో దీని ధర రూ.300 నుంచి రూ.360కి పెరగ్గా.. ఆ తర్వాత రూ.390కి పెరిగాయి.

### ధరలు ఎందుకు పెరుగుతున్నాయంటే..

ఇక గోల్డ్ ఫ్లేక్ సూపర్ స్టార్ బ్రాండ్ ధర కూడా పెరిగింది. గతంలో 10 సిగరెట్ల ప్యాక్ ధర రూ.79గా ఉండగా.. ఇప్పుడు రూ.89కి పెరిగింది. సుమారు 12.7 శాతం పెరిగినట్లయింది. మే నెలలో ఈ సిగరెట్ ధర రూ.70 నుంచి రూ.79కి పెంచారు. ఇప్పుడు ఏకంగా రూ.89కి పెరిగింది. ఈ ఏడాది ఫిబ్రవరి 1 నుంచి పొగాకు ఉత్పత్తులపై కేంద్రం పన్నులు పెంచింది. సిగరెట్లను 40 శాతం జీఎస్టీ పరిధిలోకి తెచ్చింది. అలాగే వాటిపై అదనపు ఎక్సైజ్ సుంకం కూడా విధిస్తోంది. ఈ ట్యాక్సులు సిగరెట్ తయారీ కంపెనీలపై పన్ను భారాన్ని పెంచగా.. వాటిని తాగేవారికి బదిలీ చేస్తున్నాయి.

# బీసీల రాజ్యాధికార పాదయాత్రను విజయవంతం చేయండి: రవి పటేల్ పిలుపు...

### రేపు గోల్కొండ నుంచి ప్రారంభించనున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న...

### 14,500 కిలోమీటర్ల మేర దశలవారీగా యాత్ర...



భూపాలపల్లి, సెప్టెంబర్ 16.. తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో చేపట్టనున్న ప్రతిష్టాత్మక 'బీసీల రాజ్యాధికార పాదయాత్ర'ను జయప్రదం చేయాలని ఆ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హైదరాబాద్‌లోని చారిత్రక గోల్కొండ కోట నుంచి తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న రేపు ఈ పాదయాత్రను ప్రారంభించనున్నారని వెల్లడించారు. బీసీలకు రాజ్యాధికారం, సమగ్ర సామాజిక సమానత్వం సాధించడమే ప్రధాన లక్ష్యంగా మొత్తం 14,500 కిలోమీటర్ల మేర ఈ యాత్ర దశలవారీగా సాగుతుందని స్పష్టం చేశారు. సమాజంలో అన్ని వర్గాలకు సమాన అవకాశాలు, హక్కులు, సామాజిక న్యాయం దక్కేలా ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటం సాగిస్తామన్నారు. ఈ ప్రారంభోత్సవానికి జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుంచి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల ప్రజలు, ప్రజాస్వామికవాదులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు ప్రణయ్ రాజ్, వెంకటేష్, సంతోష్, శ్రీను, రాంబాబు, సతీష్, ముక్తేశ్వర్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాల వద్ద భద్రతా ఏర్పాట్ల పరిశీలన...

### అప్రమత్తంగా విధులు నిర్వహించాలి: జిల్లా ఎస్పీ నితికా పంత్..



ఆసిఫాబాద్, **సెప్టెంబర్ 16:** గణేష్ నవరాత్రి ఉత్సవాలు,నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీస్ అధికారులు,సిబ్బంది అత్యంత అప్రమత్తంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ నితికా పంత్ ఆదేశించారు. బుధవారం కాగజ్‌నగర్ పట్టణంలోని పలు ప్రధాన గణేష్ మండపాలను ఆమె క్షేత్రస్థాయిలో సందర్శించి భద్రతా, బందోబస్తు ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మండపాల వద్ద డ్యూటీలో ఉన్న సిబ్బంది వివరాలు, బందోబస్తు పాయింట్లు, పాయింట్ బుక్‌లను తనిఖీ చేసి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు: భక్తుల సౌకర్యం & ట్రాఫిక్ నియంత్రణ. దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని, రోడ్లపై ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా క్రమబద్ధీకరించాలని స్పష్టం చేశారు.రాత్రి సమయాల్లో గస్తీని ముమ్మరం చేసి, అనుమానాస్పద వ్యక్తులు,వస్తువులపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడాలన్నారు. ఉత్సవాలు శాంతియుతంగా ముగిసేందుకు ప్రజలు,మండపాల నిర్వాహకులు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ తనిఖీల్లో కాగజ్‌నగర్ డీఎస్పీ వాహిదుద్దీన్, టౌన్ సీఐ ప్రేమ్‌కుమార్ మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బెల్లంపల్లి ఏరియాలో ఘనంగా ఏఐటీయూసీ గేట్ మీటింగ్‌లు



రెబ్బెన సెప్టెంబర్ 16 : బెల్లంపల్లి ఏరియా పరిధిలోని ఖైరగూడ ఓపెన్‌కాస్ట్, రెబ్బన సీహెచ్‌పీ, గోలేటి జనరల్ మేనేజర్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ గోలేటి బ్రాంచ్ కార్యదర్శి ఎస్. తిరుపతి ఆధ్వర్యంలో బుధవారం గేట్ మీటింగ్‌లు నిర్వహించారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వీరభద్రయ్య పాల్గొని కార్మికుల సమస్యలు, యూనియన్ పోరాటాలపై ప్రసంగించారు. ఈ సందర్భంగా వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ గుర్తింపు సంఘంగా ఎన్నికైన తర్వాత కార్మికుల సమస్యల పరిష్కారానికి స్ట్రక్చర్ కమిటీల్లో పోరాటాలు నిర్వహించామని తెలిపారు. 31 డిమాండ్లతో జూన్ 8న సమ్మె నోటీసు ఇవ్వడంతో యాజమాన్యం స్పందించి ఆర్ఎల్‌సీ సమక్షంలో కార్మికులకు అనుకూలంగా పలు అంశాలపై ఒప్పందం కుదిరిందన్నారు. ఒప్పందంలో భాగంగా పెర్క్‌పై ఆదాయపు పన్నును కంపెనీయే చెల్లించడం, సహజ మరణం పొందిన కార్మికుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియాను రూ.20 లక్షలకు పెంచడం, దసరాకు ముందే లాభాల వాటా చెల్లించడం, పెండింగ్ డిపెండెంట్ సమస్యల పరిష్కారం, మెడికల్ అన్‌ఫిట్ కార్మికులకు ప్రత్యామ్నాయ ఉద్యోగాలు, ప్రమోషన్లురిక్రూట్‌మెంట్ ప్రక్రియ వేగవంతం చేయడం, హైదరాబాద్‌లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు, రిటైర్డ్ కార్మికులకు ఉచిత ఇన్‌పేషెంట్ వైద్యం తదితర అంశాలు ఉన్నాయని వివరించారు. అలాగే మందమర్రిక్యాసనపల్లి పరిధిలో 9 శాతం హెచ్‌ఆర్‌ఏ, ఏడాది సర్వీస్ పూర్తిచేసిన వారికి ఖాళీల ఆధారంగా బదిలీలకు సంబంధించిన అంశాలపై కూడా నిర్ణయాలు జరిగాయని తెలిపారు.

### ఏఐటీయూసీలో చేరిన పలువురు కార్మికులు

ఖైరగూడలో జరిగిన గేట్ మీటింగ్ సందర్భంగా ఏఐటీయూసీ పోరాటాలు, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులైన పలువురు కార్మికులు యూనియన్‌లో చేరారు. సీనియర్ ఈపీ టీ. రామకృష్ణ, కొండిల్ల శ్రీనివాస్, ప్రశాంత్, ఈపీ ఆపరేటర్లు టీ. సంపత్, పి. తిరుపతి, ఎల్. రాములు, జనరల్ అసిస్టెంట్లు వై. తిరుమల్, భీమిని తిరుపతి, ఎం.డి. రహీమ్, డి. స్వామి, దాసరి కుమార్, గూడూరు శ్రీనివాస్, విజయ్‌కుమార్, తుమ్మల సంపత్, బి. రవీందర్‌లకు నాయకులు ఎర్రజెండా కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. కార్యక్రమాల్లో ఫిట్ కార్యదర్శులు మారం శ్రీనివాస్, ఎంబడి రామయ్య, కోడం అశోక్, జీఎం కమిటీ సభ్యులు జూపాక రాజేష్, బి. జగ్గయ్య, ఆనంద్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు కె. కిరణ్‌బాబు, ఎం.ఎ. సమీ అద్నాన్ అఫ్రీది, సహాయ కార్యదర్శులు మాల ఓదేలు, అబ్దుల్ వసీం, పుట్ట అంజయ్య, మహిళా నాయకురాళ్లు మాయ, భాగ్యలక్ష్మి, ప్రియ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అర్థమయ్యేలా బోధన చేయాలి

### కలెక్టర్ కె.హరిత



ఆసిఫాబాద్ సెప్టెంబర్ 16: కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం గన్నారంలోని తెలంగాణ మైనారిటీ సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాలను జిల్లా కలెక్టర్ కె.హరిత బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల హాజరు పట్టిక, వంటశాల, సరుకుల నిల్వ గది, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థుల్లో పఠనా సామర్థ్యాన్ని అంచనా వేసి, వారికి అర్థమయ్యే రీతిలో పాఠాలు బోధించాలని ఆదేశించారు. విద్యార్థులు వంద శాతం గురుకులంలో ఉండేలా ఉపాధ్యాయులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. మెనూ ప్రకారం సకాలంలో పౌష్టికాహారం అందించాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తూ సమయపాలన పాటించాలని స్పష్టం చేశారు.

# నిమజ్జన ప్రదేశాలలో పకడ్బందీ ఏర్పాట్లు

### కలెక్టర్ కె.హరిత ఆదేశం



ఆసిఫాబాద్ సెప్టెంబర్ 16: కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండల కేంద్రంలోని పెద్దవాగు వద్ద గల వినాయక విగ్రహాల నిమజ్జన ప్రదేశాన్ని జిల్లా కలెక్టర్ కె.హరిత బుధవారం కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ హర్మచౌదరి, డి.ఎస్.పి. వహీదుద్దీన్‌తో కలిసి పరిశీలించారు. నిమజ్జన ప్రదేశంలో అపసృతులు జరగకుండా ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా రహదారి మరమ్మత్తులు చేపట్టాలని, నిమజ్జన ప్రదేశంలోని మట్టిని చదును చేయాలని సూచించారు. విగ్రహాల సంఖ్యను బట్టి అదనపు క్రేన్లు అందుబాటులో ఉంచాలని, ఎక్కువ మంది సిబ్బందిని నియమించాలని, రహదారి, నిమజ్జన ప్రాంతంలో తగినంత వెలుతురు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా సాగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు.

# ప్రత్యేక అవసరాలు గల పిల్లల పట్ల ప్రేమతో వ్యవహరించాలి

### కలెక్టర్ కె.హరిత



ఆసిఫాబాద్ సెప్టెంబర్ 16: కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సమగ్ర శిక్ష, భారత కృత్రిమ అవయవాల తయారీ సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు సహాయ ఉపకరణాల గుర్తింపు నిర్ధారణ శిబిరాన్ని జిల్లా కలెక్టర్ కె.హరిత బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్, జిల్లా విద్యాశాఖ అధికారి సచ్చిదానంద చారితో కలిసి ప్రారంభించారు. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు చేయూత అందించాలని, వారు కూడా అందరితో సమానమేనని పేర్కొన్నారు. కనుచూపు, ఇతర అవయవాలు సరిగా పనిచేయని పిల్లలు, నడవలేని పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రేమతో వ్యవహరించాలని సూచించారు. కనుచూపు లేనివారు, నడవలేనివారు సైతం ఉన్నత రంగాలలో రాణిస్తున్నారని, ఐ.ఎ.ఎస్. అధికారులుగా ఎదుగుతున్నారని తెలియజేశారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లల్లోని ప్రతిభను గుర్తించి ఆ దిశగా ప్రోత్సహించాలని స్పష్టం చేశారు. అలింకో సంస్థ సహకారంతో సహాయ ఉపకరణాలు అందించడం అభినందనీయమని, పిల్లలు వాటిని సక్రమంగా వినియోగించుకుని ముందుకు సాగాలని కోరారు.

# గ్రామపంచాయతీలను సందర్శించిన ఎంపీడీవో.



జైపూర్ సెప్టెంబర్ 16. జైపూర్ మండలం, రామారావుపేట, టేకుమట్ల గ్రామ పంచాయతీల ను ఎంపీడీవో శ్రీపతి బాపు రావు ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామాల్లో పింఛను కోసం వచ్చిన దరఖాస్తులో అర్హులను గుర్తించుటకు వెరిఫికేషన్ చేయడం జరిగింది, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించడం జరిగింది. ఇట్టి పర్యటనలో ఎంపీడీవో తో ఏవో సైదా , హౌసింగ్ ఏఈ కాంక్ష , సర్పంచ్ పులి రాజశేఖర్ , పంచాయతీ కార్యదర్శులు డి.రజిత, టి. శ్రీనివాస్, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

# రిజిస్ట్రేషన్ చట్టం సెక్షన్ 22ఏపై కలెక్టర్‌కు టీడీపీ మెమోరాండం



ఆసిఫాబాద్ సెప్టెంబర్ 16: కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ హరితకు తెలుగుదేశం పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ కన్వీనర్ గుళ్ళపల్లి ఆనంద్ ఆధ్వర్యంలో మెమోరాండం అందజేశారు.రిజిస్ట్రేషన్ చట్టం 1908లోని సెక్షన్ 22ఏ ప్రకారం నిషేధిత ఆస్తుల జాబితాలో ఆస్తులను తప్పుగా, పరిమితికి మించి మొత్తంగా చేర్చడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. సెక్షన్ 22ఏ పరిధి, శాసన ఉద్దేశాన్ని పరిగణనలోకి తీసుకుని రికార్డులను సమగ్రంగా సమీక్షించి సవరించాలని, ఫిర్యాదులను సమర్థవంతంగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ పెరుగు ఆత్మారాం, తదితరులు పాల్గొన్నారు.

# గణనాథునికి ఆత్రం సుగుణ ప్రత్యేక పూజలు

### నియోజకవర్గం ఇంచార్జి శ్యాంనాయక్



ఆసిఫాబాద్ సెప్టెంబర్ 16: ఆసిఫాబాద్ పట్టణంలోని బజార్‌వాడిలో శ్రీ సంఘ సేవ గణేష్ మండలి ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణనాథునికి డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ మంగళవారం రాత్రి ప్రత్యేక పూజలు నిర్వహించింది. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించింది. వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరింది. గణేష్ ఉత్సవాల నిర్వహణకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తోందని, అనుమతి పొందిన గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపింది. గణేష్ మండలి సభ్యులు, భక్తులు సమన్వయంతో ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని కోరింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఇంచార్జి శ్యాంనాయక్, గ్రంథాలయం చైర్మన్ అనిల్ కుమార్, వ్యవసాయ మార్కెట్ చైర్‌పర్సన్ ఇరుకుల మంగ, కౌన్సిలర్లు, డిసిసి కార్యవర్గ సభ్యులు, మండల కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, శ్రీ సంఘ సేవ గణేష్ మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంధన భవిష్యత్తుపై విద్యార్థుల శాస్త్రీయ విశ్లేషణ

### జిల్లా స్థాయి సైన్స్ సెమినార్



ఆసిఫాబాద్ సెప్టెంబర్ 16: కాగజ్‌నగర్‌లోని డివిజనల్ సైన్స్ సెంటర్లో బుధవారం జిల్లా స్థాయి సైన్స్ సెమినార్‌ను జిల్లా సైన్స్ అధికారి కటుకం మధూకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, పరిశోధనా ఆలోచనా విధానం పెంపొందించడం, సమకాలీన సమస్యలపై అవగాహన కల్పించడం ఈ సెమినార్ లక్ష్యం. మండల విద్యాశాఖ అధికారి వాసాల ప్రభాకర్ ముఖ్య అతిథిగా, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రమీల విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని దుర్గాప్రసాద్ నిర్వహించారు. ఇండియన్ ఎనర్జీ బాస్కెట్ 2047 అవకాశాలు మరియు సవాళ్లు అంశంపై విద్యార్థులు పరిశోధనాత్మక ఆలోచనలు వెల్లడించారు. భవిష్యత్ ఇంధన అవసరాలు, సౌర, పవన, జల, అణు ఇంధనం, బయో ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, ఎలక్ట్రిక్ వాహనాలు, ఇంధన నిల్వ వ్యవస్థలపై విశ్లేషణాత్మకంగా ప్రసంగించారు. 2047 నాటికి దేశం అభివృద్ధి చెందాలంటే ఇంధన భద్రత, పర్యావరణ పరిరక్షణ, ఇంధన పొదుపు, పునరుత్పాదక ఇంధన వినియోగం, సాంకేతిక అభివృద్ధి అవసరమని వక్తలు పేర్కొన్నారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి కాగజ్‌నగర్ కస్తూరిబా గాంధీ విద్యాలయం 10వ తరగతి విద్యార్థిని గిరిజ దివ్యశ్రీకి, ద్వితీయ బహుమతి కాగజ్‌నగర్ సెయింట్ క్లారెట్ హై స్కూల్ విద్యార్థి కృష్ణ భాంగ్‌కు లభించాయి. తృతీయ బహుమతిని ఆసిఫాబాద్ జెడ్ పి హెచ్ ఎస్ బాలికల పాఠశాల విద్యార్థిని నాబా హూరియా, శ్రీ విశ్వశాంతి హై స్కూల్ విద్యార్థిని సఫా ఫాతిమా పంచుకున్నారు. సైన్స్ సెమినార్లు విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించి, సమాజ సమస్యలకు శాస్త్రీయ పరిష్కారాలు అన్వేషించేలా ప్రోత్సహిస్తాయని జిల్లా సైన్స్ అధికారి కటుకం మధూకర్ పేర్కొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓజోన్ దినోత్సవం



ఆసిఫాబాద్ సెప్టెంబర్ 16: కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఓజోన్ దినోత్సవాన్ని పురస్కరించుకుని రసాయన శాస్త్ర, భౌతిక శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సూర్యుడి నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాల నుంచి ఓజోన్ పొర జీవజాలాన్ని రక్షిస్తుందని, కాలుష్య కారకాల వల్ల ఓజోన్ పొర దెబ్బతినడం వల్ల అనేక దుష్పరిణామాలు సంభవిస్తాయని కళాశాల ప్రిన్సిపల్ కే.శ్రీదేవి వివరించారు. వాతావరణంలోకి నిరంతరం విడుదలయ్యే క్లోరో ఫ్లోరో కార్బన్ల వల్ల ఓజోన్ పొర దెబ్బతిని, అతినీలలోహిత కిరణాలు నేరుగా జీవులపై పడడం ద్వారా చర్మ క్యాన్సర్లు, ఇతర వ్యాధులు సంభవిస్తాయని రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఇ.శారద తెలిపారు. ఓజోన్ పొర రక్షణ కోసం ఏర్పాటైన మాంట్రియల్ ఒప్పందం పట్ల అందరూ అవగాహన కలిగి కాలుష్య కారకాలను తగ్గించాలని సూచించారు.

# పాలకవర్గం-అధికారులు సమన్వయంతో పనిచేయాలి

### డీఎంహెచ్ఓ డా.నరేందర్ రాథోడ్



జైపూర్,సెప్టెంబర్ 16,: జైపూర్ మండలంలోని కుందారం గ్రామపంచాయతీ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ ఆకస్మికంగా సందర్శించారు.గ్రామస్థాయిలో ఆరోగ్య కేంద్రంలోని సేవలు ప్రజలకు అందే విధంగా ప్రజాప్రతినిధులు,అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు.ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న వైద్య సేవలు,జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు,క్షయ వ్యాధి నియంత్రణలో భాగంగా చేపడుతున్న కార్యకలాపాలు,మాతా శిశు సంరక్షణ 100% గర్భవతుల నమోదు 100% టీకాలు అందించడం వంటి అంశాలపై వైద్య సిబ్బందితో చర్చించి తగు సూచనలు సలహాలు తెలియజేశారు.అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీకాల నిలువలను పరిశీలించి అన్ని రకాల వ్యాక్సిన్లను అందుబాటులో ఉంచుకోవాలని,ఒక సబ్ సెంటర్లో లేని వ్యాక్సిన్ లను ప్రకృతి నుంచి తెచ్చుకొని వాడాలని సూచించారు.ప్రతి ఆరోగ్య కేంద్రాలు,ఉప కేంద్రాలలో సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు .ముఖ్యంగా వాతావరణంలో మార్పులు వలన జ్వరాలు ఇతర వ్యాధులు ప్రబలి అవకాశముంది కనుక ముందస్తు చర్యలు చేపట్టాలని గ్రామపంచాయతీ సర్పంచులు,పాలకవర్గం,మండల అధికారులతో సమన్వయం చేసుకుంటూ చర్యలు చేపట్టాలని కోరారు.ప్రభావిత గ్రామాలలో వైద్య శిబిరములను ఏర్పాటు చేయాలని,రెసిడెన్షియల్ పాఠశాలలు,ఆశ్రమ పాఠశాలలను సందర్శించి పిల్లలకు పరీక్షలు చేయాలని,వ్యాధినివారణ చర్యలపైన అవగాహన కలిగించాలని వైద్యులకి సూచించారు.ఈ వారంలో పోషణ అభియాన్ కార్యక్రమము,ప్రపంచ రోగి భద్రత దినోత్సవాల సందర్భంగా రోగులు,వైద్య సిబ్బందితో ప్రతిజ్ఞ చేపించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు,వైద్య సిబ్బంది ద్వారా అందిస్తున్న సేవల పైన సంతృప్తి వ్యక్తం చేసి,రోజువారీగా ఈ ఔషధి కార్యక్రమం,టెలి మానస్ కార్యక్రమాలు మానసిక ఆరోగ్యం పైన అవగాహన కలిగించాలని అన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న మహిళ ఆరోగ్య కేంద్రాలను పరిశీలించి అన్ని రకాల అత్యవసర మందులు పాము కాటు,కుక్క కాటు సంబంధించినది అందుబాటులో ఉంచుకోవాలని,స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులతో సమన్వయం చేసుకుంటూ వైద్య సేవలను ముందుకు తీసుకెళ్లాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్,హెచ్ఈఓ రాంబాబు,డాక్టర్ రవి,భారతి,జయమ్మ,నాగమణి,మక్బుల్ సాదిక్,రవి,రఫీక్ పాల్గొన్నారు.

# మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలల సమస్యలపై అసెంబ్లీలో సిర్పూర్ ఎమ్మెల్యే హరీష్ బాబు



ఆసిఫాబాద్ సెప్టెంబర్ 16: కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం టీఎంఆర్ఈఐఎస్ బాయ్స్-1, బాయ్స్-2 పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలను సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు అసెంబ్లీలో ప్రస్తావించారు. బాయ్స్-1లో 9 మంది రెగ్యులర్ సిబ్బంది, 19 మంది ఔట్‌సోర్సింగ్ సిబ్బంది ఉండగా, బాయ్స్-2లోనూ దాదాపు అంతే సిబ్బంది ఉన్నారని తెలిపారు. పాఠశాలల పక్కనే డంపింగ్ యార్డు ఉండటం వల్ల విద్యార్థులు అనారోగ్యాల బారిన పడుతున్నారని వివరించారు. అడ్మినిస్ట్రేషన్ సరిగా లేదని, మారుమూల జిల్లాకు మంత్రి స్వయంగా వచ్చి రివ్యూ మీటింగ్ నిర్వహించాలని కోరారు. మండలాల్లో ఇంటిగ్రేటెడ్ మండల ఆఫీసు కాంప్లెక్సలను నిర్మించాలని కూడా అసెంబ్లీలో విజ్ఞప్తి చేశారు.

# పజలకు చేరువగా వేదలెక్స్ ఆయుర్వేద ఉత్పత్తులు

### మంచిర్యాలలో వేదలెక్స్ ఆయుర్వేదిక్ స్టోర్ ప్రారంభం



మంచిర్యాల, సెప్టెంబర్ 16: మంచిర్యాల జిల్లా కేంద్రంలో చిలుకూరి సత్యవతి సత్యనారాయణ దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేదలెక్స్ ఆయుర్వేదిక్ స్టోర్‌ను మంగళవారం ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమానికి స్కార్పియన్ స్టార్ అశ్విని రెడ్డిసాయి రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై స్టోర్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు భీమాగోని శేఖర్ మాట్లాడుతూ.. ప్రజలకు ఆయుర్వేద ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించడమే తమ లక్ష్యమని తెలిపారు.వేదలెక్స్ స్టోర్‌లో గృహ సంరక్షణ,వ్యక్తిగత సంరక్షణ,సౌందర్య సంరక్షణ,వ్యవసాయం, పశుసంరక్షణ,ఆహార సంరక్షణ తదితర విభాగాలకు సంబంధించిన వివిధ ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన పెరుగుతున్న నేపథ్యంలో ఆయుర్వేద విధానాలపై మరింత చైతన్యం తీసుకురావడంతో పాటు నాణ్యమైన ఉత్పత్తులను ప్రజలకు చేరువ చేసేందుకు కృషి చేస్తున్నామని అన్నారు.ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో స్టోర్‌ను ఏర్పాటు చేసినట్లు వివరించారు.మంచిర్యాల పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు స్టోర్‌ను సందర్శించి అందుబాటులో ఉన్న ఉత్పత్తుల వివరాలను తెలుసుకోవాలని నిర్వాహకులు కోరారు.ఈ కార్యక్రమంలో వేగా స్టార్ రమ్యకృష్ణ,షూటింగ్ స్టార్ సౌజన్య,బూస్టర్ త్రీ భీమాగోని శేఖర్,చిలుకూరి వేణుశ్రీహిత,మంచిర్యాల టీం లీడర్స్ రాజేశ్వరి, కవిత,భాగ్య, సృజనప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 17న ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల, సెప్టెంబర్ 16: జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఈ నెల 17వ తేదీన ఉదయం 10 గంటలకు ప్రజా పాలన దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ వేడుకలకు అధికారులు, అనధికారులు,ప్రజా ప్రతినిధులు,ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని తెలిపారు.

# సూపర్ బజార్ ఎల్‌పీజీ సిబ్బందికి జీఎం అభినందనలు



మందమర్రి, **సెప్టెంబర్ 16:** సింగరేణి సూపర్ బజార్ ద్వారా ఎల్‌పీజీ సేవలు అందిస్తున్న సిబ్బందిని మందమర్రి ఏరియా జీఎం ఎన్. రాధాకృష్ణ అభినందించారు. బుధవారం జీఎం కార్యాలయంలో సూపర్ బజార్ డివిజనల్ మేనేజర్ పాలకుర్తి రాజుతో పాటు సిబ్బందిని సత్కరించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ రామకృష్ణాపూర్, బెల్లంపల్లి, మందమర్రి, శ్రీరాంపూర్ ప్రాంతాల్లో ఎల్‌పీజీ సేవలను సమర్థవంతంగా అందిస్తున్న సిబ్బంది కృషిని అభినందించారు. సేవలను పారదర్శకంగా, సమర్థవంతంగా అందించినందుకు హైదరాబాద్‌లోని ఇండియన్ ఆయిల్ ఎల్‌పీజీ కార్పొరేట్ కార్యాలయం డివిజనల్ మేనేజర్ పాలకుర్తి రాజును సత్కరించి అభినందించినట్లు తెలిపారు. భవిష్యత్తులోనూ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీజీఎం (పర్సనల్) సి.హెచ్. అశోక్, సూపర్ బజార్ బ్రాంచ్ మేనేజర్ సుదర్శన్, కో-ఆర్డినేటర్ భూపతి శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

# 12 పశువులతో వాహనం పట్టివేత



మందమర్రి, సెప్టెంబర్ 16: అక్రమంగా పశువులను తరలిస్తున్న మహీంద్రా క్యాంపర్ వాహనాన్ని టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. వాహనంలో ఉన్న 8 ఆవులు, 4 దూడలు కలిపి మొత్తం 12 పశువులను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన మందమర్రి టోల్‌ప్లాజా వద్ద బుధవారం చోటుచేసుకుంది.రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ శ్రీనివాస్‌రావు నేతృత్వంలో ఎస్ఐ లచ్చన్న, సిబ్బంది టోల్‌ప్లాజా వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో ఆసిఫాబాద్ జిల్లా నుంచి జగిత్యాల జిల్లా రాజారాంపల్లె మార్కెట్‌కు పశువులను తరలిస్తున్న వాహనాన్ని తనిఖీ చేశారు.పోలీసులు వాహనాన్ని నిలిపి తనిఖీ చేస్తున్న సమయంలో డ్రైవర్ అక్కడి నుంచి పరారయ్యాడు. అతడి కోసం పోలీసులు గాలింపు చేపట్టారు.స్వాధీనం చేసుకున్న పశువులు, వాహనాన్ని తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం మందమర్రి పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.

Printed , Published and Owned by POLAGONI ALIVELU, and Printed at Smilys Online, 6-7-48, Vanasthalipuram, Shopping Complex, Rangareddy-500070. Telangana State and Published from 17-10-25, Plot No.H.No. 4-136/12, Turkayamjal Journalist Colony, Rangareddy501510, Telangana State. Editor: POLAGONI ALIVELU. PRGI No. TGTEL/25/A3190. Phone No: +91 7989151815